


A Registered Telugu Christian Newspaper
R.N.I. No.: APTEL / 2004 / 13923
Being Circulated Around the World Among Telugu Christians

# క్రైస్తవ సమాజం

THE CHRISTIAN SOCIETY

సమగ్ర తెలుగు క్రైస్తవ సమాచార వార పత్రిక

ఎడిటర్ & పబ్లిషర్ : వేపూరి శ్యామ్ సుధాకర్ పేజీలు : 14 సంపుటి : 5 సంచిక : 224-225

## తమ ప్రవక్తను కించపరిచాడంటూ పాస్టరుపై దాడి

■ గడ్డపారలు, పెట్రోల్‌తో దాడికి యత్నం ■ తృటిలో తప్పిన ఘోర ప్రమాదం ■ పాస్టర్ అరెస్ట్ రిమాండుకు తరలింపు ■ భద్రతా కారణాల దృష్ట్యా బెయిల్ మంజూరులో జాప్యం ■ సెప్టెంబరు 27న విడుదల

రెవ. ఎం.ఏ. దేవప్రియం
ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', కర్నూలు


పాస్టర్ షేక్ మక్బుల్

**కర్నూలు :** తమ మత ప్రవక్తను కించపరిచే విధంగా కరపత్రాలు పంచిపెడుతున్నారంటూ తూ॥గో॥జిల్లా రాజమండ్రికి చెందిన పాస్టర్ షేక్ మక్బుల్ పై కర్నూల్‌లోని ముస్లింలు కొందరు కేసు పెట్టడమే కాకుండా ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై సుమారు 200 మంది గడ్డపారలు, పెట్రోల్ చేతబట్టి దాడికి దిగారు. ఈ నెల 16వ తేది గురువారం రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో కర్నూలు బస్టాండుకు సమీపంలో జరిగిన ఈ దాడిలో వారు వాహనం అద్దాలను పగులగొట్టి పాస్టర్ మక్బుల్ పై భౌతిక దాడికి దిగిన కొన్ని క్షణాల్లో సమాచారమందుకున్న కర్నూలు పోలీసులు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని (మిగతా భాగం 6 లో)

● ప్రమాదమా ప్రకోపమా?

## రోడ్డు ప్రమాదంలో 'క్రైస్తవ సమాజం' ప్రతినిధి

### ఉదయ భాస్కర్‌కు తీవ్ర గాయాలు

### ప్రమాదంపై పలు అనుమానాలు

**ఏలూరు** (ప॥గో॥జిల్లా) : 'క్రైస్తవ సమాజం' ఏలూరు ప్రత్యేక ప్రతినిధి డి.ఉ



దయ భాస్కర్‌కు 29వ తేది బుధవారం సాయంత్రం 4:30 ని॥ల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక వసంత మహల్ సెంటర్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో భాస్కర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనలో ముఖ భాగంలోని కుడి కంటి క్రింద ఎముక మరియు దౌడ ఎముకలు విరిగాయి.

గుర్తు తెలియని వ్యక్తి, నెంబరు లేని ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి భాస్కర్ ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టి వెంటనే పరారయ్యాడు. గాయాలతో ఉన్న భాస్కర్‌ను స్థానికులు తొలుత ఫైర్ స్టేషన్ సమీపంలోగల సిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా అక్కడ ప్రాధమిక వైద్య (మిగతా భాగం 5 లో)

● సంస్మరణ-సంతాపం

## ఏలీషాను మరిపించిన ఆర్చ్ బిషప్ మారంపూడి జోజి

రత్నం ఫ్రాన్సిస్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', విజయవాడ



రోమన్ కథోలిక్ సంఘ ఆంధ్ర రాష్ట్ర అగ్రపీఠాధిపతి మోస్ట్ రెవరెండ్ మారంపూడి జోజి ఆగష్టు 27వ తేది శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ ఎస్పీరోడ్‌లోని బిషప్ హౌస్‌లో కన్నుమూశారన్న వార్త తెలియగానే యావత్ క్రైస్తవలోకం శోక సముద్రంలో మునిగింది. అదే రోజు రాత్రి పదిన్నర గంటలకు ఆయన భౌతిక దేహాన్ని సెయింట్ మేరీస్ చర్చిలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. ముఖ్యమంత్రి కె. రోశయ్య, ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడు, అధికార, ప్రతిపక్షాలు మరియు వివిధ పార్టీల అధినేతలు, నాయకులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే రాష్ట్ర మాజీ డీజీపీ స్వర్ణజిత్ సేన్, నామినేటెడ్ ఎమ్మెల్యే క్రిస్టియానా లాజరస్‌తో బాటు ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు, ప్రభుత్వ అధికారులు అనేక మంది ఆయన భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. (మిగతా భాగం 11 లో)






# కళ్యాణ వేదిక

*Marriage is honourable in all* Heb. 13:4

## వధువు కావలెను

| వరుని వివరములకు : (9666720345, 9951541038) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 27 | వయస్సు : 22+ |
| ఎత్తు : 5'.7" | ఎత్తు : 5'.2"+ |
| రంగు : చామన చాయ | రంగు : ఎరుపు/చామన చాయ |
| విద్య : B.A.,B.Th.,B.D | విద్య : డిగ్రీ/ థియోలాజికల్ స్టడీ అయినా సరే |
| ఉద్యోగం : Own Ministry and Own English Medium School | ఉద్యోగం : దైవ సేవకులు/ సేవ పట్ల ఆసక్తి ఉండాలి |
| కులము : మాల(క్రిస్టియన్) | కులము : పట్టింపు లేదు |

| వరుని వివరములకు : (9705522995, 9014124995) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 32 | వయస్సు : 25+ |
| ఎత్తు : 5'.8" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : MBA | విద్య : ఏదేని డిగ్రీ |
| ఉద్యోగం : Own Business (Printing Press) | ఉద్యోగం : పట్టింపు లేదు |
| కులము : శెట్టిబలిజ(క్రిస్టియన్) | కులము : పట్టింపు లేదు |

| వరుని వివరములకు : (9393988586) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 30 | వయస్సు : 23+ |
| ఎత్తు : 5'.8" | ఎత్తు : 5'.2"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : M.Sc., (Computers) | విద్య : M.Sc., (Comp.)/M.C.A/B.Tech |
| ఉద్యోగం : Software Engeneer, working in yîT®Vietnam | ఉద్యోగం : -- |
| కులము : బి.సి(సి) మాల | కులము : క్రిస్టియన్ (మాల) |

| వరుని వివరములకు : (9705522995, 9014124995) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 35 | వయస్సు : 26+ |
| ఎత్తు : 5'.7" | ఎత్తు : 5'.0"+ |
| రంగు : ఎరుపు | రంగు : -- |
| విద్య : LOMM | విద్య : ఏదేని డిగ్రీ |
| ఉద్యోగం : V. VIP Photographer & Journalist | ఉద్యోగం : ఏదైనా గవర్నమెంటు ఉద్యోగం |
| కులము : శెట్టిబలిజ(క్రిస్టియన్) | కులము : పట్టింపు లేదు |

| వరుని వివరములకు : (9949985776) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 27 | వయస్సు : 21+ |
| ఎత్తు : 5'.7" | ఎత్తు : 5'.3"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : Diploma in Engineering | విద్య : ఏదేని డిగ్రీ |
| ఉద్యోగం : స్వంత వ్యాపారం (ఉద్యోగం అవసరం లేదు) | ఉద్యోగం : -- |
| కులము : పద్మశాలి(క్రిస్టియన్) | కులము : -- |

| వరుని వివరములకు : (9848403717) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 28 | వయస్సు : 25+ |
| ఎత్తు : 6'.0" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : చామన చాయ | రంగు : ఎరుపు |
| విద్య : M.C.A | విద్య : ఏదేని పీజీ |
| ఉద్యోగం : సాఫ్టవేర్ ఇంజనీర్ | ఉద్యోగం : -- |
| కులము : నాయీ బ్రాహ్మణ(క్రిస్టియన్) | కులము : నాయీ బ్రాహ్మణ(క్రిస్టియన్) |

## వరుడు కావలెను

| వధువు వివరములకు : (9866734250, 9491718283) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 29 | వయస్సు : 30+ |
| ఎత్తు : 5'.3" | ఎత్తు : 5'.4+ |
| రంగు : చామన చాయ | రంగు : -- |
| విద్య : B.Sc., Diploma in Computers | విద్య : ఏదైనా డిగ్రీ/థియోలాజికల్ స్టడీ |
| ఉద్యోగం : ప్రైవేటు స్కూల్ టీచర్ | ఉద్యోగం : దైవసేవకులు/సేవ పట్ల ఆసక్తి గలవారు |
| కులము : మాదిగ (క్రిస్టియన్) | కులము : మాదిగ (క్రిస్టియన్) |

| వధువు వివరములకు : (9966165620, 9290586658) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 27 | వయస్సు : 28+ |
| ఎత్తు : 4'.9" | ఎత్తు : 5'+ |
| రంగు : ఫెయిర్ | రంగు : -- |
| విద్య : M.Tech | విద్య : MCA or M.Tech., |
| ఉద్యోగం : Asst. Proffessor in Engeneering College, HYD | ఉద్యోగం : ఏదైనా మంచి ప్రొఫెషన్ |
| కులము : మాదిగ (క్రిస్టియన్) | కులము : మాదిగ (క్రిస్టియన్) |

| వధువు వివరములకు : (9704158507, 040 27630068) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 28 | వయస్సు : 29+ |
| ఎత్తు : 5'.4" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : ఫెయిర్ | రంగు : -- |
| విద్య : BHMS | విద్య : MBBS |
| ఉద్యోగం : Private Practice | ఉద్యోగం : సేవాదృక్పధం కలిగిన వైద్యులైవుండాలి |
| కులము : క్రిస్టియన్ | కులము : క్రిస్టియన్ |

| వధువు వివరములకు : (08814-276998, 9949134831) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 35 | వయస్సు : 35+ |
| ఎత్తు : 5'.3" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : చామన చాయ | రంగు : -- |
| విద్య : M.A., B.Ed., | విద్య : Any Prost Graduation |
| ఉద్యోగం : Employee in Aided High School | ఉద్యోగం : ప్రైవేట్/గవర్నమెంట్ |
| కులము : బి.సి (సి) ఆదియాంధ్ర క్రిస్టియన్ (మాదిగ) | కులము : బి.సి(సి) (ఆదియాంధ్ర క్రిస్టియన్) |

మీ పిల్లల వివరాలు పై విధంగా 'క్రైస్తవ సమాజం' కు తెలియజేయండి. మీరు పత్రిక చందాదారులైయుండి, రూ.50/- ప్రచురణ ఖర్చుల నిమిత్తం పపించండి. సుళువైన మార్గంలో మంచి సమాచారం అందుకోండి.

అడ్రస్ : కళ్యాణవేదిక, C/O. 'క్రైస్తవ సమాజం', 11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం-534 275, ప॥గో॥జిల్లా

# గ్లాడిస్ స్టెయిన్స్ క్షమా గుణం నా హృదయాన్ని కదిలించింది : పవన్ కల్యాణ్

యేసు క్రీస్తు జీవిత చరిత్ర
ఆధారంగా తెరకెక్కనున్న
మరో చలన చిత్రం



లయన్ జానీ రాయ్
ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'

ప్రముఖ సినీ నటుడు పవన్ కల్యాణ్ ముఖ్య పాత్రలో నటిస్తున్న ఓ చలన చిత్రం యేసు క్రీస్తు ప్రభువు జీవిత చరిత్ర ఆధారంగా నిర్మితమౌతోంది. ఆగష్టు 31వ తేదిన జెరూసలేంలో షూటింగ్ ప్రారంభించిన ఈ చిత్ర నిర్మాణ బృందం అక్కడి నుండి పాత్రికేయులతో మాట్లాడింది.

ఈ సందర్భంగా సినీ హీరో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ జీసస్ ప్రపంచానికి గొప్ప ప్రేమ తత్వాన్ని బోధించారన్నారు.

ఒక టి.వి ప్రతినిధి,ఇండియాలో క్రిస్టియానిటీ తక్కువ కదా? ఈ సినిమా ఎలా చేస్తున్నారు? ఇలాగే హిందూ సంబధిత కథ వస్తే చేస్తారా? అని ప్రశ్నించగా పవన్- తక్కువ ఎక్కువ అని కాదు, మనది అన్ని మతాలు కలిసి ఉన్న దేశం, నాకు నచ్చితే ఎవరికి సంబంధించిన కథనైనా చేస్తానన్నారు. మరో టి.వి ప్రతినిధి, ఈ చిత్రం ఎలా అంగీకరించారు అని అడుగగా, పవన్-ఒరిస్సాలో ఆస్ట్రేలియా మిషనరీ గ్రాహం స్టెయిన్స్‌ను అతని ఇద్దరు కుమా రులను సజీవ దహనం చేశారని తెలిసి ఆ మిషనరీ భార్య ఆ హంతకులను క్షమించి వారిని వదిలేయమని కోరడం నా హృదయంలో బలంగా నాటుకుపోయిందన్నారు. సామాన్యంగా క్షమించడం వేరు. కానీ తన భర్తను, పిల్లలను చంపిన వారిని క్షమించడం అనేది జీసస్ బోధించినది మనస్పూర్తిగా చేయడమేనని, ఆ ఘటన నన్ను కదిలించివేసిందన్నారు.

8 నెలల క్రితం నా కొడుకు నా ఎదురుగా క్రింద పడిపోయాడు. వాడి మోకాలు కొట్టుకుపోయింది. అది చూడగానే నాకు చాలా బాధ కలిగింది. అది నాకే తగిలినట్టయ్యింది. ఆ సమయంలో మొట్టమొదటిగా నాకు మదర్ మేరి (మేరిమాత) గుర్తుకొచ్చారు. ఆమె ఎదుటనే తన కుమారుణ్ణి, ప్రేమ తత్వాన్ని, మంచిని బోధించిన ప్రబోధకుణ్ణి చిత్రహింసలు పెట్టి, సిలువ వేస్తుంటే ఆ తల్లి ఎంత బాధపడి వుంటుందో అనే లోతైన ఆలోచన కలిగింది. అది వెంటనే నోట్ చేసుకున్నాను. ఇది జరిగిన 5 నెలల తరువాత నిర్మాత కొండా కృష్ణంరాజు, దర్శకులు సంగీతం శ్రీనివాస్ నన్ను కలవడం, కథ వినడం ఇదంతా గమనించగా ఈ సృష్టే నన్ను ఈ పాత్ర చేయమన్నట్టనిపించింది. వెంటనే అంగీకరించాను. నేనూ మిషనరీ పాఠశాలలో చదువుకున్నాను. జీసస్ జీవితం గురించి ఎన్నో తెలుసుకున్నాను. అశాంతి, హింస నిండిన సమాజానికి ఇలాంటి సినిమాల అవసరం వుందని పవన్ అన్నారు.

# ఎమ్మెల్యే ముదునూరి దృష్టికి ఉమ్మడి సమాధుల స్థలం సమస్య

## దశాబ్ధాల సమస్యపై సానుకూల స్పందన

**నర్సాపురం**(ప॥గో॥జిల్లా) : దశాబ్ధాలుగా దళితులు, దళిత క్రైస్తవులు ఎదురొంటున్న ఉమ్మడి సమాధుల స్థలం సమస్యను గత కొన్నేళ్ళుగా రాజకీయనాయకులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తెస్తున్నా ఇంతవరకు పరిష్కారం దొరకలేదు. అయితే ఈ విషయమై నర్సాపురం శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజును 'ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్'(ఎఐసిసి) కలిసి వినతి పత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎఐసిసి కమిటీ సభ్యులు నర్సాపురం ఆర్డీవో మరియు తహసిల్దారులను కలిసి ఇదే విషయమై వినతి పత్రాన్ని సమర్పించగా వారు కూడా ఈ విషయమై సానుకూలంగా స్పందించి తగు స్థలాన్ని సేకరించి ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యే ముదునూరికి వినతిపత్రం ఇస్తున్న ఎఐసిసి కమిటీ

శాసన సభ్యులను మరియు ఆర్డీవో, తహసిల్దారును కలిసిన వారిలో ఎఐసిసి నర్సాపురం పట్టణ మరియు మండల కమిటీ ఛైర్మన్ బిషప్ డా॥బి.సుగుణరావు, ప్రెసిడెంట్ అపోస్టల్ కె. ఏలియారాజు, సెక్రటరి వి.శ్యామ్ సుధాకర్, ట్రజరర్ సిహెచ్.జాన్ బాబు, కన్వినర్ నల్లిమెల్లి జోసఫ్, వైస్ ప్రెసిడెంట్లు రెవ. బి.సామ్యెల్ జాన్, డా॥ జి.సుగుణరావు, వంగలపూడి జక్కరయ్య, సలహాదారుడు దొండపాటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

అలాగే స్థానిక వివిధ ఐక్య సహవాసాలు కూడా విడివిడిగా ఎమ్మెల్యేను, అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలిసింది. మొత్తానికి ఎన్నో ఎళ్ళుగా కొనసాగుతున్న ఈ సమస్య నేటికైనా పరిష్కరించబడాలని నర్సాపురం క్రైస్తవులంతా కోరుకుంటున్నారు.

# గిడియన్స్ నర్సాపురం శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

**నర్సాపురం**(ప॥గో॥జిల్లా) : 'గిడియన్స్ ఇంటర్నేషనల్ ఇన్ ఇండియా' నర్సాపురం శాఖ(2010-2012) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. ఆగష్టు 22 ఆదివారం మధ్యాహ్నం 3గం॥లకు స్థానిక మిషన్ హైస్కూల్ లో లయన్ దాసరి దేవరాజు అధ్యక్షతన జరిగిన 'గిడియన్స్ ఇంటర్నేషనల్ ఇన్ ఇండియా' నర్సాపురం శాఖ సమావేశంలో గిడియన్స్ స్టేట్ కోర్డినేటర్ వి. రత్నకుమార్(విజయవాడ), ఏరియా కోర్డినేటర్ వి.ఎస్. రాజబాబు(ఏలూరు) ముఖ్య అతిధులుగా పాల్గొని దైవ వర్తమానాలందించారు. అనంతరం ఏరియా కోర్డినేటర్ వి.ఎస్. రాజబాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించి శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక జరిపించారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా లయన్ దాసరి దేవరాజు, ఉపాధ్యక్షులుగా జె.ప్రకాశరావు, కార్యదర్శిగా బి. శాంసన్‌రాజు, కోశాధికారిగా బి.ఆనందరాజు, చాప్లిన్‌గా డా॥ వి.బాబూరావు, మెంబర్‌షిప్ ఛైర్మన్‌గా టి. శామ్యేల్ బాబు, చర్చ్ ఎసైన్‌మెంట్ సెక్రటరీగా బి. శామ్యేల్ జాన్, మెమోరియల్ బైబిల్ సెక్రటరీగా కెఎమ్ఎస్ డేనియల్, ఫెయిత్ ఫండ్ సెక్రటరీగా కెఎస్ ప్రకాశ్, స్క్రిప్చర్ సెక్రటరీగా బి.మాణిక్యాలరావు ఎన్నికయ్యారు. విఎస్ రాజబాబు నూతన కార్యవర్గ పదవీ ప్రవేశ ప్రార్థన చేసి సభ్యులను అభినందించారు.

ప్రతీ సంఘ నాయకత్వం తమ ఎస్సీ జాబిత సభ్యులకు వాక్యపు కౌన్సిలింగ్ యివ్వాలి, వివరణకై : http://tinyurl.com/29aajua

'జీవజలములు' రేడియో పరిచర్యల తెలుగు క్రైస్తవ వెబ్‌సైట్‌ను దర్శించండి : www.jeevajalamulu.hpage.com

# సంపాదకీయం

వేపూరి శామ్ సుధాకర్

## తప్పుడు పనులు తప్పు కాదుట....!?

సంఘాన్ని భ్రష్టు పట్టించడం... దోచుకు తినడం...మోసాలు చెయ్యడం...దౌర్భాగ్య కార్యకలాపాలు సాగించడం...విచ్ఛలవిడిగా అక్రమాలకు పాల్పడడం...ఇవేవీ పట్టించు కోదగ్గ పెద్ద తప్పులు కాదుట. పైగా దైవ సేవకులకు ఈ పాపాల నుండి మినహాయింపు ఇవ్వాల్ట. అలాగే ఆ తప్పుడు పనులను బయట పెట్ట కూడదు.....ట. వారి పాప కృత్యాకు సంఘం బలైపోయినా పర్వాలేదు గాని వాటిని బయట పెట్టడం మాత్రం క్షమించరాని పెద్ద నేరమేనట. ఇదీ నేటి నాయకులు కొందరు అంటున్న మాట. కాదు కాదు 'క్రైస్తవ సమాజం' పత్రికకు పరోక్షంగా ఇచ్చే బెదిరింపు. అంతే కాదండోయ్ తప్పుడు పనులు ఎక్కడ జరగడంలేదూ..... మా తప్పుడు పనులే దొరికాయా.... అంటూ దీర్ఘాలు తీసే నాయకులూ లేకపోలేదు. ప్రపంచమంతటి దోషాలు వెతికి వెలికితీసి బయటపెట్టాక చివరాఖర్న మా దోషాలేమైనా వుంటే.... మావల్ల సమాజానికేమైనా నష్టం కలిగివుంటే అప్పుడు బయటపెడుదురుగాని అప్పటి వరకూ తామేం చేసినా ఎలా దోచుకున్నా, ఎన్ని వెర్రి వేషాలేసినా చూసీ చూడనట్టు పోవాలని ఓ పేద్ధ ఉపోద్ఘాతంతో కూడిన సలహా ఇచ్చిన బడా నాయకులూ మాకు తారసపడ్డారు.

క్రైస్తవ నాయకులు, బోధకులు, పాదిరులుగా చెలా మణీ అవుతున్న కొందరు గత పదేళ్ళుగా 'క్రైస్తవ సమాజం' కృషికి ఇస్తున్న బహుమానాలివి. క్రైస్తవేతరుల కంటే, మతోన్మాదుల కంటే క్రైస్తవులే సంఘ అభివృద్ధికి, సౌవార్తీకరణకు పెద్ద అడ్డంకి అన్నాడో మహానుభావుడు. ఒక పాస్టరంటే మరో పాస్టరుకు పడదు. ఒకరి అభివృద్ధిని చూచి మరొకరు ఓర్చలేరు. ఒక సేవకుని పరిచర్యను మరో సేవకుడు అడ్డుకోవడం. దెబ్బ తీసుకోవడం. ఇవి చాలవన్నట్లు కులాల పేరుతో, డినామినేషన్ల పేరుతో, అర్థం పర్థం లేని విధానాల పేరుతో స్వంత ఆదిపత్యాల కోసం సంఘాన్ని తూట్లు పొడిచీ పొడిచీ దేవుని వాక్యానికి, నీతికి స్థానం లేకుండా చెయ్యడం...పేద ధనిక తేడాలు చూపించడం...తోటి సేవకుడు తప్పుడు పనులు చేసినా చూసీ చూడనట్టు వదిలేయడం (వీడూ అలాంటివాడే గనుక). దేవుని పక్షంగా గద్దించే ధైర్యవంతులు... నీతిమంతులు క్రైస్తవ సంఘంలో కురువవ్వడం...వ్యక్తులను బట్టి, కులాలను బట్టి, బంధుత్వాలను బట్టి తీర్పులు చెప్పే నీతిమాలిన దైవ సేకులు ఎక్కువవ్వడం...సదరు సేవకుడు తనను ఎవ్వరూ ఏమీ అనడం లేదనే ధైర్యంతో విచ్ఛల విడిగా దుష్టత్వం జరిగించడం...చివరికి పోలీసులకో, ప్రభుత్వ అధికారులకో, మీడియాకో దొరికి బట్టబయలవ్వడం వంటివి సర్వ సాధారణమైపోయాయి. లోకానికి దేవుని నీతి వాక్కులను ప్రకటించేవారు ఇలాంటి దారుణ సంఘటనల్లో కనబడే సరికి ఆ ప్రభావం ఎంతో నమ్మకంగా సేవ చేసే బహు కొద్ది మంది దైవ సేవకులపై పడడం... దేవుని సేవకు తీవ్ర అంతరాయం, దేవుని నామానికి అవమానం...ఇదీ నేడు క్రైస్తవ సమాజంలో జరుగుతున్న తీరు.

నువ్వు క్రైస్తవుడవై వుండి, నీది క్రైస్తవ పత్రికై వుండి ఒక పాస్టరు చేసిన వెధవ పనిని బయట పెడతావా అన్నాడు ఆ మధ్యకాలంలో ఫోన్లో విజయవాడ నుండి ఓ పెద్ద పాస్టరుగా చలామణి అయిపోతున్న వ్యక్తి. ఆతగాడు పాస్టరుగా చలామణి అవుతూనే కొందరు స్త్రీలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు తెలిసింది. అంతమాత్రమే కాదు దేవుడి పేరు చెప్పి జనాలను చూపించి రాజకీయ నాయకుల వద్ద, బడా బడా వ్యాపారుల వద్ద వేలకు వేలు గుంజుకుంటూ లక్షలాది రూపాయిలు గడిస్తూ... ఓ 'కిరాయి రౌడీ పాస్టరు' లా వ్యవహరిస్తుంటాడన్నమాట. ఇది మచ్చుకు మాత్రమే. ఇలా ఎప్పుడు పాస్టర్ల ముసుగులో అక్రమాలకు పాల్పడ్డా వారి అక్రమాన్ని 'క్రైస్తవ సమాజం' ఖండించినా ఇలాంటి బెదిరింపులు, ఫోన్ కాల్స్ 'క్రైస్తవ సమాజం' కు అలవాటుగా మారిపోయాయి. ఇక కొన్ని సందర్భాలలో దారుణమైన బూతులు, బెదిరింపులు షరా మామూలే.

కొందరు నాయకులు, పాదిరులు అనేది ఏమిటంటే దైవ సేవకులు తప్పుడు పనులు చేయడం పెద్ద తప్పు కాదట, ఆ తప్పును బహిర్గతం చేస్తూ క్రైస్తవ సంఘాన్ని మేల్కొల్పడమే దారుణమట. ఆలయాలను దోచుకోవడం...దుర్మార్గాలు చేసి క్రైస్తవ సంఘానికి, దేవునికి తలవంపులు తేవడం...సేవకుల మధ్య, సంఘాల మధ్య స్వార్థ రాజకీయాలు చేసి కులాల పేరుతో, డినామినేషన్ల పేరుతో...చివరికి సేవ'కుల' ఐక్య సంఘాల పేరుతో సంఘాన్ని తూట్లు పొడుస్తూ, ఇష్టారాజ్యంగా దోచుకు తింటున్నా చూసి కూడా చూడనట్టుండాలట. ఇదీ నేటి నవీన బోధకుల కొత్త బోధ. అంతే కాని వీళ్ళు చేస్తున్న దురాగతాలు మాత్రం మానరట. మనస్సు మార్చుకోరట. పశ్చాత్తాప పడరట. సంఘాన్ని ఇలా పాడు చేస్తూనే ఉంటారట.

'ద్రాక్షా తోటలను చెరుపు నక్కలను పట్టుకోండి. సహాయము చేసి గుంట నక్కలను పట్టుకోండంటూ! ఇలాంటి వారికోసవే కాబోలు దేవుడు సంఘానికి(పరమగీతం 2:15) పిలుపునిచ్చాడు. క్రైస్తవ సంఘమా ఇలాంటి వారి విషయంలో బహు జాగ్రత్త వహించాలి. మన సంఘాలను... మన విశ్వాసాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి. 'ఎవడును మిమ్మును మోసపరకుండా చూచుకొనుడి' అంటూ కడవరి దినాలలో మన విశ్వాస జీవితాన్ని భ్రష్టుపట్టించే వారి విషయంలో జాగ్రత్త పడాలని(మార్కు 13:22, మత్తయి 24:4, 10:16-17) ప్రభువు హెచ్చరిక చేస్తాడు. అందుకే క్రైస్తవ సంఘమా జాగ్రత్త.

# భూదిగంతాలు

అంతర్జాతీయ వార్తలు

## అమెరికా పాస్టర్ అనాలోచిత ఆగ్రహానికి అమాయకులు బలి

గతంలో ఉగ్రవాదులు జరిపిన 'సెప్టెంబర్ 11' దాడులకు నిరసనగా ఖురాన్ ప్రతులు తగులబెడతామన్న అమెరికన్ పాస్టర్ టెర్రీ జోన్స్ ప్రకటన ప్రపంచ వ్యాప్తంగా ప్రకంపనలు సృషి ్టంచింది. 2001లో న్యూ యార్క్ నగరంలో ఉగ్రవాదులు కూల్చివేసిన వరల్డ్‌ట్రేడ్ సెంటర్ ప్రదేశం (గ్రౌండ్ జీరో)లో మసీదు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే ఫ్లోరిడాకు చెందిన ఇమామ్ మహమద్ ముస్రీ అక్కడ మసీదు నిర్మించ బోమని తమతో అంగీకారం కుదుర్చుకున్నందున ఈ చర్యను ఉపసంహరించుకుంటున్నట్లు ఆనక టెర్రీ తాఫీగా సెలవిచ్చేసరికే ప్రపంచం భగ్గుమనిపోయింది. భారత్‌లోని కాశ్మీరుకు సహా ఆ మంటలు వ్యాపించి విధ్వంసం సృషించాయి. కాశ్మీర్,పంజాబ్ తదితర రాష్ట్రాలలో చర్చిలు, క్రైస్తవ సంస్థలు కూల్చబడడమే కాకుండా సుమారు 20 నిండు ప్రాణాలు బలైపోయాయి.


పాస్టర్ టెర్రీ జోన్స్

ఏ నాయకులైనా ఇలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు విశాల దృష్టితో ముందు వెనుక ఆలోచించాలి. లేదంటే వారు చేసే బుర్ర తిరుగుడు వ్యాఖ్యలకు ఎందరో అమాయకులు బలైపోతారు. ఇలాంటి వ్యాఖ్యలను మిగతా పెద్దలు వెంటనే ఖండించాలి. సమస్యవుంటే పరిష్కారానికి వేరే మార్గాలు వెతుక్కోవాలి తప్ప ఇలా కాదు.


కాశ్మీర్‌లో కూల్చివేసిన క్రైస్తవ సంస్థ
ఇన్‌సెట్‌లో కూల్చివేతకు ముందు చిత్రం

## నిజమైన క్రైస్తవులకు లోక రిజర్వేషన్లు అవసరమా?



- టి. జాన్ గెర్షోన్ శ్రీనివాస రావు
వ్యవస్థాపక అధ్యక్షులు : 'క్రైస్తవ ఉద్యమం', హైదరాబాద్.
సెల్ : 9849951262, 9963675041, 9000724943

లోకంలో ప్రభుత్వాలు ఇచ్చే రిజర్వేషన్లు క్రైస్తవులకు అవసరమా లేదా? అని ప్రశ్నించుకుంటే బైబిల్ ప్రకారం దేవుని బిడ్డలైన క్రైస్తవులు ఇచ్చువారే గాని పుచ్చుకునేవారు కాదు. దేవుడు క్రైస్తవులను లోకమునకు వెలుగై యున్నారని చెప్పారు. మిమ్ములను తలగా ఉంచుతాను గాని తోకగా ఉంచనని పరిశుద్ధ గ్రంథంలో రాయబడింది. బైబిల్ ప్రకారం క్రైస్తవుల వెలుగులో అన్యులు జీవించాలి. లోకంలోని సంపద యావత్తు మన తండ్రియైన దేవుని సృష్టి. దానికి క్రైస్తవులందరూ వారసులు. సృష్టి యావత్తును స్వతంత్రించుకుని దానిని అనుభవించగలిగినవాడే నిజమైన క్రైస్తవుడు. ప్రభుత్వాలు ఇచ్చే ఎంగిలి మెతుకులకు ఆశపడి అన్య మతాలనుండి పరిశుద్ధపరచబడి బాప్తిస్మము పొంది క్రైస్తవులమని చెప్పుకునేవారు కక్కినదానికి, విడిచి పెట్టినదానికి తిరిగి ఆశపడకూడదు. డబ్బు తప్ప యావత్ ప్రపంచంలోని సంపద మన దేవుని సృష్టి. వాటికి మనమంతా వారసులం. వాటిని స్వతంత్రించు కుని అనుభవించే విధానం నేర్చుకోవాలి గాని మనిషి సృషించిన డబ్బుకు దాసోహం అయ్యి కోట్లు సంపా దించి అంతా దేవుని ఆశీర్వాదమని చెప్పుకునే క్రైస్తవ నాయకులు, పెద్దలు, బిషప్పులు, క్రైస్తవ సంస్థల పెద్దలు నేరుగా నరకానికి వెళ్ళక తప్పదు. ఇటీవల దైవజనులు అని చెప్పుకుని క్రైస్తవ నాయకులుగా వెలిగినవారు హత్యలు గావించబడుతున్నారు. లోక చట్టాలకు వ్యతిరేకంగా కొందరు గనులు అక్రమంగా త్రవ్వి ఆ అక్రమార్జనతో ప్రభువు సేవ చేస్తున్నారని వినికిడి. ఇలాంటివారు ప్రముఖ దినపత్రికల్లోని హెడ్ లైన్‌లలో సీరియల్‌గా ఎక్కుతూ క్రైస్తవ్యాన్ని భ్రష్టుపట్టి స్తున్నారు.

అందుకే లోక ఐశ్వర్యానికి, సిరి సంపదలకు, క్రైస్తవ జీవితానికి సంబంధం లేదు. క్రైస్తవ్యం అనేది ఆత్మకు సంబంధించినది. ఆత్మ దాని దయచేసిన దేవునియొద్దకు పరిశుద్ధంగా చేర్చగలిగేదే క్రైస్తవ మార్గం. అంతేగాని ఫోకస్ లైట్లు, సినిమా సెట్టింగులు, మైక్ సౌండ్ టెక్నిక్స్ వల్ల ఆత్మలు రక్షించబడవు. క్రైస్త వుల నడవడిక వలన, క్రియలవలన అన్యులు క్రీస్తును తెలుసుకొనే అవకాశం ఉంది.

క్రైస్తవులంటే దళితులు కారు, వెనుకబడినవారు కానే కారు. క్రైస్తవులనీ దళిత క్రైస్తవులనీ హరిజన క్రైస్తవులనీ బి.సి.సి గ్రూప్ వారనీ మైనారిటీలనీ ఆది ఆంధ్ర క్రైస్తవులనీ ఏవేవో వారికిష్టమొచ్చిన డివిజన్స్ చేసి డివైడ్ & రూల్ పాలసీగా మాట్లాడుతుంటే క్రైస్తవ బిషప్‌లు, అపోస్తులులమని చెప్పుకొనేవారు, రెవరెండ్లు, మోస్ట్ రెవరెండ్లని పిలవబడేవారు నిమ్మకు నీరెత్తినట్లు వింటూ కూర్చున్నారు గాని ఒక్కరుగూడా దానిని ఖండించరు, స్పందించరు. అది ఏమని అడిగితే దేవుడు చూసుకుంటాడని తెలివైన సమాదానం చెపుతూ వారు ఏ.సి రూములు, ఏ.సి కార్లు, వారి ఎస్టేట్‌లు కాపాడు కునే పనిలో నిమగ్నమై ఉన్నారు. వాస్తవం ఆలోచిస్తే క్రైస్తవుల అభివృద్ధి కొరకు, వారి ఆర్థిక సహాయం కొరకు దేవుడు క్రైస్తవ సహోదరులను ప్రేరేపించి బైబిల్లో చెప్పబడిన ప్రకారం దేవుని వాక్యానికి లోబడి భారత దేశం లాంటి వెనుకబడిన దేశాలకు, అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్, స్విట్జర్లాండ్, కెనడా, జర్మనీ లాంటి దేశాల నుండి క్రైస్తవ సంస్థలకు వస్తున్న ఆర్థిక సహాయం 1990 సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం వచ్చిన డబ్బు మొత్తాన్ని క్రైస్తవుల సంఖ్యతో భాగిస్తే ఒక్కో తలకు కోటి రూపాయిలు వచ్చినట్లు లెక్కలు చెపుతున్నాయి. అంటే ఒక్కొక్క యిం టికి ఆరుగురు క్రైస్తవులు ఉంటే 6 కోట్ల రూపాయిలు వచ్చి ఉండాలి. కాని ఆ డబ్బు ఏమౌతోంది. క్రైస్తవ సంస్థలు క్రైస్తవులకు అందుబాట్లో ఉన్నాయా? క్రైస్తవ సంస్థలు క్రైస్తవులకు ఆర్థికంగా సామాజికంగా సహాయపడుతున్నాయా? రాష్ట్రంలో ఎన్ని క్రైస్తవ సంస్థలు ఉన్నాయి. ఎన్ని కోట్లు పాశ్చ్యాత్య దేశం నుండి వస్తున్నాయి? ఆ డబ్బు ఏమౌతోంది? క్రైస్తవ సంస్థలపై క్రైస్తవులందరికీ ఎటువంటి అధికారముంది. క్రైస్తవ సంస్థలు వారి కుటుంబ సంస్థగా చలామణి అవు తుంటే అది చట్ట ప్రకారం చెల్లుతుందా! ఏయే సంస్థ ఎన్ని కోట్ల రూపాయిలకు పడగలెత్తింది. ఆ కోట్ల రూపాయిలు నిజమైన క్రైస్తవులకు అందితే క్రైస్తవులం దరూ కోటీశ్వరులే.

బైబిల్ ప్రకారం ధనవంతుడు దేవుని రాజ్యములో ప్రవేశించుటకంటే సూది బెజ్జములో ఒంటె దూరుట సులభము మరియు ధనవంతుడు-లాజరు కథ సారాంశం కూడా అదే. ఈ లోకంలో ధనధాన్యాలతో తులతూగుతూ తోటి క్రైస్తవులకు సహాయపడలేని క్రైస్తవ సంస్థలు, ధనవంతులైన క్రైస్తవులు నరకానికి వెళ్ళక తప్పదు.

క్రైస్తవులు ఆర్థిక ఇబ్బందులకు గురి కావడానికి రెండే రెండు కారణాలు 1. దేవునియందు భయభక్తులు కలిగి దేవునిపై ఆధారపడి ఉండకపోవడం. 2. క్రైస్తవ సంస్థలలో జరుగుతున్న నేరాలు, ఘోరాలు నాకెందుకులే అని పట్టించుకోకపోవడం.

అనేక మంది క్రైస్తవులు కేవలం ప్రభుత్వం ఇచ్చే రిజర్వేషన్ల కోసం ఎదురుచూస్తూ దేవుడిచ్చే ఎన్నో ఆశీర్వాదాలను పొందుకోలేకపోతున్నారు. మదించి కోట్లు గడిస్తున్న అనేక క్రైస్తవ సంస్థలకు క్రైస్తవులకు మధ్య నెలకొని ఉన్న దూరం వలన ప్రభుత్వ రిజర్వేషన్ల కొరకు క్రైస్తవులు ఎదురు చూస్తుంటే క్రైస్తవ సంస్థల నేతలు పట్టించుకోకుండా వారి స్వంత సంపాద్యం పెంపొందించుకోడానికి నేరాలు, ఘోరాలు చేయడానికి కూడా వెనుకాడక పరుగులెత్తుతున్నారు. అదే పరలోకం అనుకుంటూ ఈ లోకంలోవుండే ఇహలోక భోగాలన్నీ అనుభవిస్తున్నారు.

ఈ లోకంలో లాజరు లాంటి అనేక పేద క్రైస్తవ విశ్వాసులు పరలోక రాజ్యంలో సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహాలతో దేవుని సన్నిధిలో సకల ఐశ్వర్యాలతో పరలోక రాజ్యంలో ఉంటారని ఆశిద్దాం.

# ప్రార్థనే ఆధారం దేశమంతటా సువార్త విస్తరణే ధ్యేయం

## దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్న విశ్వవాణి

## పట్టుదలతో ప్రార్థిస్తున్న ప్రత్యేక ప్రార్థనా బృందాలు

కె. జోసెఫ్ స్టీఫెన్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'

**పాలకొల్లు**(ప॥గో॥జిల్లా) : 'స్వభాష మిషనరీలు-స్వదేశీ సహాయం' అన్న నినాదంతో ముందుకు పోతూ మారుమూల గ్రామాల్లో సువార్త ప్రకటిస్తూ సంఘాలు లేని గ్రామాల్లో సంఘాలు స్థాపించడం, డినామినేషన్లకు అతీతంగా భారత దేశమంతటా విస్తరించడమే ధ్యేయంగా సాగుతోంది 'విశ్వవాణి'. ఈ పరిచర్యపట్ల ఆకర్షితులై ప్రతి వారం ఒక రోజు ప్రార్థించడానికి తీర్మానించుకున్న వివిధ సంఘాల విశ్వాసులు ప్రార్థనా బృందంగా ఏర్పడ్డారు. ప్రతి బుధవారం సాయంత్రం 6 గం॥ల నుండి 8గం॥ల వరకు బృందం సభ్యులలో ఎవరో ఒకరి ఇంట కూడుకొని ప్రార్థించడమే వీరి పని. దేవుడిచ్చిన ఐక్యతతో సుమారు రెండున్నర సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ ప్రార్థనా పరిచర్య సెప్టెంబరు 15వ తేది నాటికి 150 వారాలు పూర్తి చేసుకుంది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 15వ తేదిన స్థానిక లాకుపేట సెయింట్ ఆండ్రూస్ లూథరన్ చర్చిలో విశ్వవాణి మిషనరీ ప్రార్థనా సమావేశం ఎంతో దీవెనకరంగా జరిగింది. విశ్వవాణి అసోసియేట్ డైరెక్టర్ యం.అగస్టీన్(హైదరాబాద్) ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కీర్తనల గ్రంథం మొదటి అధ్యాయంతో ప్రారంభమైన ప్రార్థనా బృందం వాక్య ధ్యానాలు 150వ అధ్యాయం వరకు వచ్చాయి. ఈ సందర్భంగా బ్రదర్ అగస్టీన్ మాట్లాడుతూ కీర్తనల గ్రంథం విశిష్టత, దేవుని స్తుతించడంలో, ప్రార్థించడంలో అవి ఉపయోగపడే రీతి తదితర ఆసక్తికర విషయాలను ఆయన వివరించారు.

కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల విశ్వవాణి కోఆర్డినేటర్లు, స్థానిక సంఘాల కాపరులు, విశ్వాసులు, విశ్వవాణి పోషకులు పాల్గొని ప్రార్థించుటలో పాలివారయ్యారు. నర్సాపురం ప్రాంతీయ విశ్వవాణి కోఆర్డినేటర్ బ్రదర్ ఎన్.యేసురాజు ఈ ప్రార్థనా బృందానికి నాయకత్వం వహించి సమన్వయపరుచుకుంటూ సేవలో ముందుకు సాగిపోతున్నారు. ఈ పరిచర్య మరింత విస్తరించబడులాగునను, విశ్వవాణి పరిచర్యల కొరకును ప్రార్థిద్దాం.

# దైవ ప్రార్థనతో జగన్‌ను ఆశీర్వదించిన డా॥ దివాకర్

**తొండంగి** (తూ॥గో॥జిల్లా) : జగన్ ఓదార్పు యాత్రలో భాగంగా గత నెల 1వ తేదిన తొండంగి విచ్చేసారు. తొండంగి మండల పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు డా॥ యు.దివాకర్ మరియు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఏర్పాటు చేసిన పేదల పెన్నిధి డా॥ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహావిష్కరణ జగన్ చేతులమీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అశోక్‌బాబు మరియు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం జగన్ ఓదార్పు



యాత్ర విజయవంతం కావాలని మరియు పాస్టర్స్ అందరూ మేలులు పొందాలని, క్రైస్తవులు కోరుకుంటున్నట్టుగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే ప్రజా నాయకుడు కావాలని డా॥ దివాకర్ ప్రార్థన, ఆశీర్వాదాలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా ముగించారు.

కార్యక్రమంలో డా॥ దివాకర్‌తోబాటు, మం దల పాస్టర్స్ ప్రెసిడెంట్ రెవ.యు. పాల్సన్, కార్యవర్గం మరియు అనేక మంది పాస్టర్స్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# ఘనంగా జరిగిన పాస్టర్ పరం జ్యోతి జ్యేష్ఠ పుత్రుని వివాహం

**గోపాలపురం** (ప॥గో॥జిల్లా) : స్థానిక మండలం దొండపూడి గ్రామానికి చెందిన పాస్టర్ బిక్కిన పరం జ్యోతి ఎస్తేర్ రాణి దంపతుల జ్యేష్ఠ పుత్రుని వివాహం సెప్టెంబరు 4వ తేదిన కొవ్వూరులోని రోటరీ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. అన్య మతం నుండి ప్రభువును ఎరిగి ఆయన కోసం సమర్పించుకొని పరం జ్యోతి దంపతులు దొండపూడి గ్రామంలో విస్తారమైన సేవ చేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె వైద్య వృత్తిలో శిక్షణ పొందుతుండగా, రెండవ కుమారుడు ఇంజనీరింగ్‌లో పట్టభద్రుడయ్యారు. పెద్ద కుమారుడు హైదరాబాద్‌లోని ఇసిఐఎల్‌లో ఉద్యోగం చేస్తున్నారు. బుట్టాయిగూడెంకు చెందిన రెవ.అలెగ్జాండర్ వివాహకర్తగా వ్యవహరించి పరిశుద్ధ వివాహంతో ఇరువురినీ ఒకటిగా చేసారు. ఈ వివాహానికి వివిధ జిల్లాల నుండి సేవకులు, క్రైస్తవ ప్రముఖులు, ఆయన బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ వివాహ కార్యక్రమానికి దేవుడు వర్షం లేకుండా అద్భుతం చేశారని పరంజ్యోతి దంపతులు మా ప్రతినిధికి చెప్పారు. నూతన దంపతుల వైవాహిక జీవితం కొరకు పాఠకులెల్లరు ప్రార్థించాలని ఆయన కోరారు.

# అగ్ని బాధితులకు 'గుడ్ న్యూస్' సాయం

**నర్సాపురం** (రూరల్) : మండలంలోని సారవ గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని



ప్రమాదంలో మోగంటి గెద్దయ్య, మోగంటి చంద్రయ్యలకు చెందిన ఇళ్ళు, గేదెలు కాలి బూడిదయ్యాయి. సర్వం కోల్పోయిన ఇరు కుటుంబాలకు లక్ష్మణేశ్వరంకు చెందిన 'గుడ్‌న్యూస్ సోషల్ అర్గనైజేషన్' అధ్యక్షులు డా॥ గోగులమండ సుగుణరావు సహాయాన్ని అందజేశారు. నర్సాపురం తహసిల్దారు జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా బాధితులకు ట్రంకు పెట్టెలు, చాపలు, ఇత్తడి నీళ్ళ బకెట్లు, వస్త్రాలు, బియ్యం, వంట నూనె, కందిపప్పు మొదలగు నిత్యావసర వస్తువులను అందజేశారు.

ఈ సహాయ కార్యక్రమంలో పెర్సిపిల్ సికిలి,అపో॥ కె. ఏలియారాజు,వి.శ్యామ్ సుధాకర్,వంగలపూడి జక్కరయ్య, జి.మోహన్‌రావు. జి. సుకుమార్, సాయినాద్ ప్రసాద్, దొండపాటి స్వాములు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. చుట్టుప్రక్కల ఎక్కడ ఇటువంటి సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి బాధితులను ఆదుకుంటున్న సంస్థ అధ్యక్షులు డా॥ సుగుణరావును జవహర్‌లాల్ నెహ్రూ అభినందించారు.

# ఎఐసిసి అధ్యక్ష, కార్యదర్శులకు గలిలయ పాస్టర్ల ఘన సన్మానం

**నర్సాపురం**(రూరల్) : 'ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్' (ఎఐసిసి) ని బలపరచుకోవడమంటే మనలను మనం బలపరచుకోవడమేనని ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ నర్సాపురం



శాఖ అధ్యక్షులు మరియు గలిలయ పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ ప్రెసిడెంట్ అపో॥ కె. ఏలియారాజు అన్నారు. తీరప్రాంత పాస్టర్ల ఐక్య సహవాసం 'గలిలయ పాస్టర్స్ అసోసియేషన్' సమావేశం సెప్టెంబరు 20వ తేదిన మండలంలోని వేములదీవి ఫెయిత్ చర్చి(పాస్టర్ తిరుమాని ఆనందరావు చర్చి)లో పాస్టర్. పి. జయపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతనంగా ఎఐసిసి నర్సాపురం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన అపో॥కె.ఏలియారాజు, వి.శ్యామ్ సుధాకర్‌లను ఘనంగా సన్మానించారు. ఎఐసిసి విశిష్టతను వి.శ్యామ్ సుధాకర్ వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులంతా పాల్గొన్నారు.

# అడుక్కు తినేవారిని బెదిరించి, పాస్టర్‌ను అదిరించి డబ్బు గుంజుకున్న వైనం

## అడ్డగోలు సంపాదనకోసం పాత్రికేయ విలువలను మంటగలిపిన మీడియా ప్రతినిధులు నిర్వాకం

**సీతాంపురం** (నర్సాపురం,ప॥గో॥జిల్లా) : పెళ్ళి పందిరిలోకి ఒక్కసారిగా నలుగురు వ్యక్తులు దూసుకొచ్చి వీడియోలు తీయడం ప్రారంభించారు. జరుగుతున్నదేమిటో...వచ్చిన వ్యక్తులెవరో అర్థం కాక మీరు ఎందుకు వీడియో తీస్తున్నారని ప్రశ్నించగా 'బాల్య వివాహం చెయ్యడం చట్టరీత్యా నేరం. ఈ విషయం బయటికి పొక్కితే మీరంతా జైలుకు పోతారు' అంటూ బెదిరింపు...పెళ్ళి పందిరిలో గందరగోళం...మా కులాచారం ప్రకారం చిన్న వయస్సులోనే పెళ్ళిళ్ళు చేస్తామంటూ ప్రాధేయపడ్డారు. అయినా వాళ్ళు వినిపించుకోలేదు. రూ.30 వేలు ఇస్తే పెళ్ళి జరగనిస్తామని, లేదంటే ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళతామని బెదిరించడంతో కుల పెద్దలు రంగంలోకి దిగి పెళ్ళి తంతు జరిపిస్తున్న పాస్టర్ వద్ద నుండి రూ.7 వేలు, పెళ్ళి కొడుకు తల్లి వద్ద నుండి రూ. 2500లు ఇప్పించి ఆ మీడియా ప్రతినిధులను వెనక్కి పంపి పెళ్ళి తంతు ముగించారు.

మందులోల్లు అని పిలువబడే షెడ్యూల్డు తెగలకుచెందిన వాళ్ళు సీతారాంపురం కాలువ ప్రక్కగల రోడ్డును ఆనుకొని ఉన్న ఖాళీ జాగాలో అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. వీరి ప్రధాన వృత్తి యాచకత్వం. ఉదయానే ఇళ్ళకుతిరిగి ఆయా ఇళ్ళల్లో రాత్రి మిగిలిపోయిన ఆహార పదార్థాలను, వారూవీరూ వేసే చిల్లర డబ్బులను సేకరించుకుని జీవిస్తుంటారు. ఎప్పుడైనా నాన్ వెజ్ తినాలనిపిస్తే కొనుక్కు తినే స్తోమత లేక పిల్లులను వేటాడుకుని తింటుంటారు. కప్పుకోడానికి సరైన గుడ్డగాని, నివసించడానికి అనువైన గూడు గాని లేక బ్రతుకు భారంగా గడిపే వీరి జీవితాలు పగవాళ్ళకు కూడా రాకూడదని వారంటుంటారు. ఊరి జనం ఏం పెడతారోనని ప్రతి పొద్దూ ఎంతో ఆశగా ఎదురుచూసే జీవితాలు వీరివి. అక్కడక్కడ వచ్చిన సొమ్ము రూపాయి రూపాయి కూడబెట్టి శుభకార్యాలు చేసుకుంటారు. అందరూ తలో చెయ్యివేసి మరీ వీరికి సహాయపడుతుంటారు. భర్తలను కోల్పోయి బ్రతుకు భారమై పిల్లలను పెంచలేక, ఆరోగ్యం సరిలేక ఏ క్షణానైనా ప్రాణం గుటుక్కుమంటే బిడ్డల పరిస్థితి ఏమౌతుందోననే తపనతో రెండు కుటుంబాలకు చెందిన(వైధవ్యం పొందిన) మహిళలు తమ పిల్లలకు పెళ్ళి చెయ్యాలని తలంచారు. అమ్మాయికి సుమారు 16 ఏళ్ళు. అబ్బాయికి 18 ఏళ్ళు ఉండడంతో లోకజ్ఞానం లేని ఆ మహిళలు పెళ్ళి జరిపించేందుకు సిద్ధపడ్డారు.అంతలో ఈ గొడవ వచ్చిపడింది. బాధ్యత కలిగి జర్నలిస్టులుగా వారికి కౌన్సిలింగ్ చేసి తప్పులను తెలియజేయాల్సింది పోయి సమాచారం అధికారులకు తెలియజేయకుండా ఉండేందుకు సొమ్ములు గుంజుకోవడం అతి నీచమైన చర్య. అడుక్కు తినేవారిని సైతం వదలని వీరి నిర్వాకం ప్రజల్లో మీడియా పట్ల ఏహ్యాభావం కలిగింస్తోంది. పత్రికా విలువలకు తిలోదకాలిచ్చి డబ్బు సంపాదనే ధ్యేయంగా మీడియా పరువు మంటగలుపుతున్న కొందరు ప్రతినిధుల వ్యవహార శైలిలో మార్పురావాల్సిన అవసరం ఎంతైనావుంది.

చివరికి ఈ విషయం పోలీసుల వరకూ చేరింది. మీడియా ప్రతినిధులు గుంజుకున్న సొమ్ము తిరిగి బాధితులకు అందింది. పాత్రికేయుల ఉద్యోగాలూడాయి.

● అభిమానం శృతిమించితే...?

# కృష్ణా జిల్లాలో దివంగత ముఖ్యమంత్రి డా॥ వైయస్ఆర్ సమాధి!?

ఏమిటీ... మన ప్రియతమ దివంగత ముఖ్యమంత్రి డా॥ వైయస్ఆర్ సమాధి ఇలాగుందని ఆశ్చర్యపోతున్నారా? ఆశ్చర్యపోకండి ఇది నిజంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ఆర్ సమాధే! నమ్మండి. ఇది నిజం. తమ నాయకుడిపై అభిమానమున్నవారు ఎక్కడైనా గుడులు కట్టడం చూసాం, విగ్రహ ప్రతిష్టలు చేయడం ఎరుగుదుం, బస్ షల్టర్లు, చలివేంద్రాలు, వివిధ కట్టడాలకు సదరు నాయకుని పేరు పెట్టుకొని వారి అభిమానాన్ని చాటుకోవడ విన్నాము. చూస్తున్నాము. కాని కృష్ణా జిల్లా ఆత్కూరులో ఇటీవల ఓ వీరాభిమాని ఏమనుకున్నాడో ఏమో ఏకంగా వైయస్ఆర్ సమాధినే కట్టించేసుకున్నాడు. మరి వైయస్ఆర్ భౌతిక కాయం ఇడుపులపాయ సమాధిలో పెట్టడం మేం కళ్ళారా చూసామంటారా...ఓకే అక్కడికే వస్తున్నా. మరి సమాధి అన్నాక ఎవరో ఒకరి దేహం దాని కింద ఉండాలి కదా?! ముమ్మాటికీ ఉండాలి. ఎవరు కాదన్నారు. అయితే ఎవరి సమాధిపైనో వైయస్ఆర్ పేరు పెడితే బాగుండదు కదా అందుకనే మనోడు అన్నీ ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చాడు. ఒక కోడి గుడ్డును తీసుకొచ్చి దాన్నే వైయస్ఆర్ అన్నాడు. దానిని భూమిలో (ఈ సమాధి ఉన్న చోటనే) కప్పెట్టి దానిపై ఇదిగో...ఇలా గోరీ కట్టాడు, అభిమానం శృతిమించడమంటే ఇదే కాబోలు అంటూ ఆ దారినపోతూ వీటిని చూచినవాళ్ళంతా ముక్కున వేలేసుకుంటున్నారు.






ప్రతీ సంఘ నాయకత్వం తమ ఎస్సీ జాబిత సభ్యులకు వాక్యపు కౌన్సిలింగ్ యివ్వాలి, వివరణకై : http://tinyurl.com/29aajua

'జీవజలములు' రేడియో పరిచర్యల తెలుగు క్రైస్తవ వెబ్‌సైట్‌ను దర్శించండి : www.jeevajalamulu.hpage.com

# దళితులకు ఉచిత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రారంభించనున్న ఓయం

*లయన్ జానీ రాయ్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', రాజమండ్రి, తూ॥గో॥జిల్లా*

గకవరం కృష్ణునిపాలెం 'ఇవాంజలికల్ హెల్పింగ్ హ్యాండ్'(ఇహెచ్‌హెచ్) ప్రాంగణంలో ఈ నెల 11వ తేది శనివారం సాయంత్రం ఆపరేషన్ మొబలైజేషన్ (ఓయం) ప్రత్యేక పార్థనా సమావేశం రెవ.జుహాని హలోనెన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఓయం ఇంటర్నేషనల్ మిషనరీ మరియు ఇవాంజలికల్ ఫెలోషిప్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రెవ. మధుసూదన్ దాస్ హాజరవ్వగా సభకు రెవ. టి.టి విక్టర్ అధ్యక్షత వహించారు. ఈ ఏడాది గోకవరంలో దళితులకు ఉచిత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నిర్మాణం ప్రారంభిస్తున్నామని, దానికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే జరుగుతున్నాయన్నారు.

అలాగే 2011 జూలైలో విశాఖ రానున్న 'లోగోస్' ఓడ(షిప్) విషయమై ప్రార్థించాలని, యౌవన క్రైస్తవులు స్వచ్ఛందంగా సేవలందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా సేవ చేస్తున్న10వేల మంది ఓయం పాస్టర్స్ గురించి, ఓయం అందిస్తున్న అన్ని సేవలను గూర్చి సభ అంతా ప్రత్యేక ప్రార్థనలు చేసారు. 12వ తేదిన రాష్ట్ర పాస్టర్స్ అసోసియేషన్ అధ్య క్షులు రెవ.ప్రతాప్ సిన్హా కొమానపల్లి వారి చర్చిలో ఓయం ఆదివారంగా పాటించారు.


ఇఫ్‌ఐ డైరెక్టర్ రెవ.మధుసూదన్ దాస్ ఓయం స్టేట్ కోఆర్డినేటర్ రెవ.కె.అనిల్‌కుమార్, రెవ. జుహాని హలోనెన్, రెవ.జాన్ సునందన్, రెవ.శుభాకర శాస్త్రి, రెవ.కె.గిద్యోన్, రెవ.మోజస్‌బాబు, రెవ. కరుణాకర్, రెవ.బి.రాజు తదితరులు

ఈ కార్యక్రమాల్లో ఓయం స్టేట్ కోఆర్డినేటర్ రెవ.కె.అనిల్ కుమార్, రెవ.జాన్ సునందన్,రెవ.శుభాకర శాస్త్రి, రెవ.కె.గిద్యోన్, రెవ.మోజస్‌బాబు, రెవ. కరుణాకర్, రెవ.బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# రౌతులపూడి గ్రామంలో కుష్ఠురోగులకు దుప్పట్లు పంపిణీ

**రౌతులపూడి**(తూ॥గో॥జిల్లా) : స్వతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్థానిక పాస్టర్ రెవ. యాదగిరి కుమార్ కుష్ఠరోగులకు మరియు పేదలకు సుమారు 50 దుప్పట్లు పంపిణీ చేశారు. అంతే కాకుండా వీరికి ప్రతి రోజు సాయంకాలము ఉచితంగా భోజన సదుపాయం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సీఓయం సంస్థ వారు కూడా కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. దిక్కులేని వారిని, విధవరాండ్రను వారి ఆపదలో ఆదుకోవటమే నిజమైన భక్తి అని యాకోబు భక్తుడు సెలవిచ్చిన వాక్య ప్రకారం ఈ కార్యక్రమాలు చేస్తున్నామని రెవ. యాదగిరి కుమార్ లబ్ధిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి ఎంపీపీ పులి మేరీ సుజాత పాల్గొని రెవ. కుమార్ సేవలను అభినందించారు.

ఈ సేవా కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుటకు దాతలు, అభిమానులు సహాయం చెయ్యదలచుకుంటే యాదగిరి కుమార్ : 9849318504 కు సంప్రదించగలరు. ఈ కార్యక్రమం ముందుకు జయకరంగా సాగునట్లు ప్రతి ఒక్కరు ప్రార్థించాలని ఆయన కోరారు.

మీ ప్రాంతంలో 'క్రైస్తవ సమాజం' పత్రికను పరిచయం చేయండి.
వివరాలకు : ఎడిటర్, 'క్రైస్తవ సమాజం',
11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం - 534 275, ప॥గో॥జిల్లా.

# మహిళపై పాస్టరు అత్యాచారం

- పోలీసులకు ఫిర్యాదు, పరారీలో పాస్టర్
- కేసు పెట్టిన మహిళపై పాస్టరు కొడుకు దౌర్జన్యం
- ఇరువురి కోసం పోలీసుల గాలింపు

**ఏలూరు**(ప॥గో॥జిల్లా) : క్రైస్తవ సంఘంలో దేవుని కంటే వ్యక్తి పూజలు ఎక్కువైపోయాయి. దేవుని వాక్యం కంటే పాస్టర్ల మాటలకే విశ్వాసులు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. దేవుని ప్రతినిధి కదా అని గుడ్డిగా నమ్మే విశ్వాసుల అభిమానాన్ని తమ స్వార్ధ ప్రయోజనాలకు వాడుకొని దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్న చందంగా కొందరు పాదిరులు ఎంచక్కా ధనం, స్వంత బలం, సమాజంలో పలుకుబడి కూడబెట్టుకునే పనిలో ఉండగా మరి కొందరు వెర్రి వేషాలేసి దారుణాలకు ఒడిగడుతున్నారు. తేనె పూసిన కత్తిలాంటి వారి మాటల వలలో అనేక మంది అబలలు చిక్కుబడివారిలో కొందరు బయటికి చెప్పుకోలేక వ్యసనపడి విశ్వాస జీవితానికి దూరమై పోతుంటే. అక్కడక్కడా కొన్ని సంఘటనలు మాత్రమే పోలీస్ స్టేషన్ గడప దాకా వెళ్తున్నాయి. మరి కొందరైతే ఎందుకొచ్చిన గొడవలే అని సర్దుకు పోతున్నారు.

ఏలూరులో ఓ ప్రముఖ సంఘానికి చెందిన పాస్టర్ పి.దీనబాబు గత మూడున్నర సంవత్సరాల క్రితం గుంటూరు జిల్లా మంగళగిరి నుండి ఏలూరుకు పరిచర్య నిమిత్తం పంపబడ్డాడు. అయితే ఆ సంఘ విధానాల ప్రకారం సంఘ సేవలో తర్ఫీదు నిమిత్తం కడప నుండి ఒక భార్యా భర్తల జంట ఏలూరులోని ఈ సంఘానికి పంపబడ్డారు. అలా వచ్చిన నూతన సేవకుని భార్యపై పాస్టర్ దీనబాబు కన్ను పడింది. గత రెండు నెలలుగా ఆమెను లైంగికంగా వేదించ సాగాడు. గత నెల 24వ తేదీ (శుక్రవారం) రాత్రి ఏదో ఒక పనిమీద భర్తను బయటికి పంపి ఆమెపై మానభంగం చేసాడు. సంఘస్తుల సహకారంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. విషయం తెలుసుకొని పాస్టర్ పరారయ్యాడు. ఈ సంగతి తెలుసుకున్న పాస్టర్ దీనబాబు కుమారుడు జోషి కొంత మంది సంఘస్తులను వెంటబెట్టుకొని బాధితురాలిపై దౌర్జన్యానికి దిగగా పోలీసులు ఆమెకు రక్షణ కల్పించినట్లు తెలిసింది.

పాస్టరు ప్రవర్తనపై ఆరా తీయగా ఇతడిపై మంగళగిరిలో ఇతని మూడవ భార్య గతంలో కేసుకూడా పెట్టినట్టు తెలిసింది.

'క్రైస్తవ సమాజం' పత్రిక మీ ఇంటి వద్దకు రావాలంటే!
రూ.150/-లు సంవత్సర చందా చెల్లించండి.
అడ్రసు : 11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం - 534 275. సెల్ : 9963069484

# రోడ్డు ప్రమాదంలో 'క్రైస్తవ సమాజం' ప్రతినిధికి తీవ్ర గాయాలు

***(మొదటి పేజీ తరువాయి)*** సేవలందించిన వైద్యులు ప్రాణాపాయం లేదని చెప్పారు. అనంతరం ఆరార్ పేటలోని ప్రభ ఎముకల ఆసుపత్రికి భాస్కర్‌ను తరలించగా అక్కడ వైద్యులు శస్త్ర చికిత్స చేసి పూర్తి వైద్య సేవలందించారు.

### అనుమానాలకు తావిచ్చిన ఘటన

ఏలూరు వసంతమహల్ సమీపంలో సెప్టెంబరు 29వ తేది బుధవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన పలు అనుమానాలకు తావిస్తోంది. బైక్‌పై వేగంగా వచ్చి ఢీకొట్టిన వ్యక్తి వెంటనే పరారవ్వడం, బైక్‌కు నెంబరు లేకపోవడంపై పలువురు అనుమానం వ్యక్తం చేశారు.

అంతమాత్రమే ఏలూరు సమాధుల తోట నిర్వహణలో జరుగుతున్న అవకతవకలను, కమిటీలోని కొందరు వ్యక్తుల అక్రమ నిర్వాకాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ 'క్రైస్తవ సమాజం' పత్రికలో గత కొన్ని నెలలుగా ప్రచురిస్తున్న ప్రత్యేక కథనాలకు ప్రభుత్వ అధికారులు స్పందించి చర్యలు చేపట్టడంతో జీర్ణించుకోలేని కొందరు వారి తప్పుడు పనులు ఒప్పుకొని సరిచేసుకోవడానికి బదులు వాస్తవాలను ప్రజల దృష్టికి తెచ్చిన 'క్రైస్తవ సమాజం' పత్రికపైన, పత్రికకు ఈ వాస్తవాలను ఆధారాలతో సహా అందిస్తున్న స్థానిక ప్రతినిధి ఉదయ భాస్కర్ పైనా ఇటీవల జరిగిన సమాధుల తోట కమిటీ సమావేశంలో నిప్పులు చెరగి, పాస్టర్లన్న సంగతి కూడా మర్చిపోయి నానా దుర్భాషలాడడమే కాకుండా, తమకున్న పలుకుబడితో ఏమైనా చేయగలమని పరుష పదజాలంతో మాట్లాడినట్టు తెలిసింది. ఇది జరిగిన కొద్ది రోజులకే ఈ సంఘటన జరగడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఏలూరు సమాధులతోట కమిటీలో శాశ్వతంగా తమ పదవులు అక్రమ మార్గంలో పదిలపరుచుకోవాలని భావించిన కొందరి కలలు 'క్రైస్తవ సమాజం' చెదరగొట్టిందన్న ఆక్రోశంతో స్థానిక ప్రతినిధిపై వీరు కక్ష సాధింపు కొరకు ఏమైనా చెయ్యించారా? అన్న అనుమానాలున్నాయి.

సమాధుల తోట కమిటీ గౌరవ అధ్యక్షునిగా వున్న స్థానిక బిషప్ జాన్ ఎస్‌డి రాజు ను 'క్రైస్తవ సమాజం' ఎడిటర్ ఈ విషయంలో గురువారం సాయంత్రం కలిసి తమ అనుమానాన్ని వెలిబుచ్చగా ఆ విధంగా జరిగిందని తాను అనుకోవడం లేదని బదులిచ్చారు. ఒక వేళ ఇదే గనుక నిజమైతే అది ఈవేళ కాకపోతే రేపైనా బయట పడక మానదని, అలాంటిదే గనుక జరిగితే దానిని తాను తీవ్రంగా ఖండిస్తానన్నారు.

### ఎఐసిసి సానుభూతి, ఖండించిన

'క్రైస్తవ సమాజం' పత్రిక ఏలూరు ప్రతినిధి ఉదయ భాస్కర్‌కు జరిగిన ప్రమాదం అనుమానాలకు తావిచ్చేదిగా వుందని, జరిగిన తీరు, ఘటనకు ముందు ఏలూరులో జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్న 'ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్'(ఎఐసిసి) జిల్లా ప్రెసిడెంట్ యం.జగ్‌జీవన్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ యు. రాజ్‌కుమార్, జిల్లా మీడియా ఇన్‌చార్జ్ గుత్తుల సాల్మన్ దొర తదితరులు తీవ్రంగా ఖండించారు. ఏదైనా ప్రచురించే స్వేచ్ఛ రాజ్యాంగం ప్రకారం పత్రికలకుందని, అలాగే పత్రికలలో వచ్చిన వార్తలు నిరాధారమైనవిగా ఎవరికైనా అనిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, లేదా ప్రజాస్వామ్య పద్ధతిలో ఖండించాలి తప్ప ఇలా అప్రజాస్వామికంగా వ్యవహరించడం సిగ్గుచేటని, అందునా క్రైస్తవ నాయకులై వుండి ఇలా పత్రికలపై విరుచుకు పడడం దుర్భాషలాడడం, ప్రతినిధులపై దాడులు చేసి భయపెట్టడం వంటివి క్రైస్తవ సమాజానికి తలవంపులు తెచ్చే లజ్జాకరమైన పనులన్నారు. సంఘటనలో గాయపడిన ఉదయ భాస్కర్‌కు తమ సానుభూతి వ్యక్తం చేస్తూ త్వరగా కోల్కోవాలని దేవుని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఇదిలా ఉండగా రోమ్‌నగరం తగలబడుతుంటే ఫిడేల్ వాయించకున్న చక్రవర్తి చందంగా... ఈ సంఘటన గురించి తెలిసికొన్న ఏలూరులోని కొందరు భలే జరిగిందంటూ సంతోషించినట్లు సమాచారమందింది.

ఎవరేం చేసినా అన్యాయంపై పోరాటం ఆగదని, ఎన్ని అడ్డంకు లెదురైనా సామాన్యులు, అన్యాయానికి గురవుతున్న వారి పక్షంగా నిలబడి తన కలం దూసుకు పోతూనే ఉంటుందని ఈ విషయంలో తన ప్రాణాలను సహితం లెక్క చేసేది లేదని ఉదయ భాస్కర్ అన్నారు.

**నాయకుల పరామర్శ :** ఉదయ భాస్కర్‌కు యాక్సిడెంట్ జరిగిందన్న వార్త తెలుసుకున్న స్థానిక క్రైస్తవ నాయకులు ఐసిఎం బిషప్ జాన్ ఎస్‌డి రాజు, ఏలూరు పాస్టర్స్ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు, 'యేసే పరిష్కారం' టివి వర్తమానికులు కారుపాటి శాంతి సాగర్, అధ్యక్షులు ఎస్ జాన్సన్, 'విన్ అవర్ నేటివ్' సంస్థాధినేత జీవన్ కుమార్, రెవ. ఎబినేజర్ శాస్త్రి, డా॥ యం.సి.న్యూటన్ బాబు(నర్సాపురం), స్థానిక విలేఖరులు తదితరులు ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు.


ALL TRUTH BIBLE THEOLOGICAL UNIVERSITY INTERNATIONAL

Estd : 2001
Regd.with Govt of India
Regd.No.259-01,811/03


Director

*Affiliated* : Emmanuel Educational Charitable Trust. Regd. No.24/IV/1997,
*Accredited* : Johanes Gutan Burg University Tot. Germany.



One Sitting & Year wise | With Less Fees, More Valuable | Excellent Knowledge, International Degrees | Regular College & Correspondence

| BACHELORS | | |
|---|---|---|
| B.A | B.B | B.G. |
| B.Th | B.Min | B.Div |
| B.Mis | B.B.S | B.B.H |
| B.C.E | B.C.H | B.C.L |
| B.C.S | B.Et | B.Misn |
| B.Nu | B.Ps | B.Pe |
| B.R.E | B.S.O | B.T.D |
| B.An | B.L. | |

| MASTERS | | |
|---|---|---|
| M.A | M.B. | M.G. |
| M.Th | M.Min | M.Div |
| M.Mis | M.B.S | M.B.H |
| M.C.E | M.C.H | M.C.L |
| M.C.S | M.Et | M.Misn |
| M.Nu | M.Ps | M.Pe |
| M.R.E | M.S.O | M.T.D |
| M.An | M.L. | M.Phil |
| M.C.M | | |

| DOCTORS | | |
|---|---|---|
| D.A | D.B. | D.G. |
| D.Th | D.Min | D.Div |
| D.Mis | D.B.S | D.B.H |
| D.C.E | D.C.H | D.C.L |
| D.C.S | D.Et | D.Misn |
| D.Nu | D.Ps | D.Pe |
| D.R.E | D.S.O | D.T.D |
| D.An | D.L. | S.T.D |
| Ph.D | (Research Programs) | |

1) **ONE SITTING - Who can apply?** That One Sitting Course System will be given for only discontinued students and Senior Pastors, Evangelists. It is a correspondence Course system and the course material is available here.
2) **YEAR WISE Correspondence Course - Who can apply?** For all the interested people of Christian and Non Christian Men and Women, to get Bible Training by correspondence direct from their houses.
3) **REGULAR UNIVERSITY - Who can apply?** For all the interested people of Christian and Non Christian men and women. Education required is minimum 10th Pass or Fail if they can write English, they could get Bible Training by staying in the University.
4) **ORDINATIONS :** For Evangelist, Pastor, Rev and Doctor Anointments (Ordination) will be done.
5) **LANGUAGES :** Study materials are there in Telugu, English, Hindi, Tamil, Kannada and Punjabi (they can write in any of those languages).
6) **AFFILIATION :** Affiliation / Networking of Churches, Bible Schools, Colleges and other Ministries with A.T.B.T.U.
7) **PROSPECTUS :** For getting full details, application form and prospectus they should send Rs.100/- by M.O./D.D. in favour of Dr. Abraham Velpula, Vijayawada. We will send them on receipt of the amount.

**Director : Arch Bishop. Dr. ABRAHAM VELPULA,** M.A., B.Th., B.D., M.Th., Ph.D., D.D.
**A.T.B.T. UNIVERSITY,** *D.No.32-41-1, Machavaram Down, Eluru Road, VIJAYAWADA - 520 004, A.P., S.India.*
*Fax:0866-2433437, (O) Ph: 0866-6524482, Cell:094403 56946 e-mail:atbtuniversity@yahoo.co.in, www.atbtuniversity.com*


నేర్చుకోండి నేర్పించండి బైబిల్ నాలెడ్జ్ సాంగ్స్. లాగాన్ : www.jeevajalamulu.hpage.com

## మేఘున స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**యలమంచిలి**(ప॥గో॥జిల్లా) : 'మేఘున ఇంటీరియర్ పీపుల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్' ఆధ్వర్యంలో అక్టోబరు 7వ తేది గురువారం యలమంచిలి మండలం కనకాయలంక గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి డి.ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు నగరానికి చెందిన 'విన్ అవర్ నేటివ్స్' సంస్థ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమెరికా దేశం నుండి రెవ. మాల్కమ్ థిల్లిస్ Rev. Malkam Thyllis నేతృత్వంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా॥ టామ్ Dr. Tom మరియు వైద్య బృందం వస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆదరణకు నోచుకోని ఈ మారు మూల లంక గ్రామంలో సరియైన వైద్య సదుపాయం లేక ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారి నిమిత్తం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి రోగ నిర్ధారణ చేశాక విదేశాల నుండి తెచ్చిన ఎంతో ఖరీదైన మందులను ఉచితంగా అందజేస్తామన్నారు. కనకాయలంక గ్రామంలోనే కాక చుట్టుప్రక్కల గ్రామాలవారు కూడా ఈ శిబిరం అందించే వైద్య సేవలు పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమానికి 'విన్ అవర్ నేటివ్స్' వ్యవస్థాపకులు రెవ. పి.జీవన్ కుమార్ ఎంతో సహాయపడుతున్నారని ఉదయ భాస్కర్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహణ నిమిత్తం, ఏర్పాట్లు మరియు మంచి వాతావరణం నిమిత్తం ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని ఆయన కోరారు.

## తణుకు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆవిర్భావం

*బ్రదర్ మాణిక్యాలరావు,ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం',తణుకు,ప॥గో॥జిల్లా*

తణుకు పరిసర ప్రాంతాలలో క్రైస్తవులకు ఐక్య సహవాసం ఉన్నప్పటికీ సంఘ కాపరుల సాదకబాధలు చర్చించుకునేందుకు ఒక ప్రత్యేక ఐక్య వేదిక లేకపోవడంతో తణుకు పాస్టర్లంతా కలసి ఒక ఐక్య వేదికగా ఏర్పడ్డారు. రిజిస్టర్డ్ నెంబరు 226/2010 గల ఈ ఐక్య సహవాసానికి 'తణుకు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్'(టఫ్) అని నామకరణం చేశారు. ఈ ఫెలోషిప్ కార్యవర్గంలో అధ్యక్షులుగా రెవ.డా॥ హొరెత్ బి.మల్లిపూడి, సెక్రటరీగా రెవ. డా॥ జిఎస్ హనోకు, ట్రజరర్‌గా బ్రదర్ ఎస్ సునీల్ కుమార్, ఉపాధ్యక్షులుగా రెవ.ఎస్.సామ్యేల్, సహాయ కార్యదర్శిగా బ్రదర్ వి.జాన్‌మోజస్, ఉపకోశాధికారిగా పాస్టర్ ఎస్.స్టాన్లీ వెస్లీ, కార్యవర్గ సభ్యులుగా రెవ. ఎ. జీవాధరరావు, పాస్టర్ కె.జాన్, పాస్టర్ కె.బ్లెస్సింగ్‌రాజు, పాస్టర్, యం.యేసురత్నం, పాస్టర్ వి.నతానియేలు, పాస్టర్ కె.జోసఫ్ వినుతికుమార్, పాస్టర్ వి.విజ్ఞానరావు, సిస్టర్ పి.భారతిలక్ష్మి, సిస్టర్ యం.వరలక్ష్మి(రిబ్కా) తదితరలున్నారు.

## తమ ప్రవక్తను కించపరిచాడంటూ పాస్టరుపై కేసు నమోదు

*(మొదటి పేజీ తరువాయి)* దాడిచేస్తున్న మూకను చెదరగొట్టి పాస్టర్ మక్బుల్‌ను అదుపులోకి తీసుకున్నారు. స్థానిక మతస్థులు పెట్టిన కేసుతో పోలీసులు పాస్టర్ షేక్ మక్బుల్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. అతి సున్నితమైన సమస్య కనుక, శాంతి భద్రతల దృష్ట్యా పాస్టర్ మక్బుల్‌ను 26వ తేది వరకు జైల్లోనే వుంచి 27వ తేది సోమవారం ఆయనను బెయిల్‌పై విడుదల చేసారు. ఇకనుండి ఆయన కోర్టు వాయిదాలకు కర్నూలు కోర్టుకు హాజరు కావలసి వుంటుంది.

ఎబినేజర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ తిమోతి రాజు ఆధ్వర్యంలో సెప్టెంబరు 14,15,16 తేదిలలో కర్నూల్, కొత్త బస్టాండ్ వద్దగల ఎన్టీఆర్ నగర్‌లో నిర్వహించిన సభలలో వాక్య పరిచర్య చేసేందుకు పాస్టర్ మక్బుల్ ఆహ్వానించబడ్డారు. అయితే ఆ సభలు మూడు రోజులు విజయవంతంగానే జరిగాయి. చివరి రోజు సభ ముగించుకుని తిరుగు ప్రయాణం నిమిత్తం 16వ తేది రాత్రి పదిన్నర గంటల సమయంలో ఒక అద్దె వాహనంలో బస్టాండుకు బయలుదేరిన మక్బుల్‌ను ఓ పథకం ప్రకారం కాపు కాచి మార్గం మధ్యలో ఆ మతస్థులంతా పోగై పట్టుకొని వాహనం అద్దాలను రాళ్ళతో పగులగొట్టి మక్బుల్ పై దాడికి దిగారు. తోపులాట జరుగుతున్న తరుణంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి దాడికి దిగినవారిని చెదరగొట్టి మక్బుల్‌ను అదుపులోకి తీసుకున్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు ఇంత వరకు ఏ విధమైన కేసులు పెట్టలేదు.

### జైల్లోనే కుమార్తె పుట్టిన రోజు జరుపుకున్న మక్బుల్

ఇంట్లో ఎవరిదైనా పుట్టినరోజు అంటే ఆ ఇల్లంతా పండగే. అందులోను తమ బిడ్డల పుట్టిన రోజు అంటే తల్లిదండ్రులకు, ఇంటిల్లపాదీ మరీ ఆనందంగా గడుపుతారు. 22వ తేది బుధవారం పాస్టర్ మక్బుల్ కుమార్తె పుట్టినరోజు పండగను జైల్లోనే జరుపుకున్నారు. జైల్లో ఉన్నవారందరికీ స్థానిక పాస్టర్ తిమోతి, యేసుపాదం మరికొందరు సేవకులతో పండ్లు, పలహారం పంచిపెట్టి, వాక్యమందించి, దేవుని స్తుతించి ఘనంగా జరుపుకున్నారు. కొంత మానసికంగా బాధ ఉన్నప్పటికీ క్రీస్తులో తన బాధను దిగమింగుకొని దేవుడిచ్చిన ఆనందాన్ని ఇతరులతో పంచుకున్నారు.

అసలు పాస్టర్ మక్బుల్ ముద్రించి పంచుతున్న కరపత్రం ఏంటి? దానిలో మహ్మద్ ప్రవక్తను కించపరిచే విధంగా వ్యాఖ్యలున్నాయా? కర్నూలు ముస్లింలకు ఆయనపై అంత కోపమెందుకొచ్చింది? అసలు ఇస్లాం నుండి మక్బుల్ క్రైస్తవుడుగా ఎందుకు మారినట్లు? పాస్టరెందుకైనట్లు? ప్రాణాంతమైన వ్యాఖ్యలెందుకు చేస్తున్నట్లు? మగ్బుల్‌పై దాడి అప్పటికప్పుడు జరిగిందా లేక ఎప్పటి నుండైనా పథకం రూపొందించారా? ఇత్యాది ప్రశ్నలకు జవాబులను వచ్చే సంచికలో తెలుసుకుందాం. పాస్టర్ మక్బుల్‌తో ఇంటర్వ్యూ కోసం వేచి చూడండి.

**పత్రికాఫీసు అడ్రసు :**
**11-6-26/1, గాంధీనగర్-2,**
**నర్సాపురం-534 275, ప॥గో॥జిల్లా**

## ఆదిపత్య పోరులో సమాధులతోట వ్యవహారం

- నిర్వీర్యమౌతున్న నూతన కమిటీ
- అజమాయిషీ కొరవడడంతో 'డాన్'లా వ్యవహరిస్తున్న వాచ్‌మెన్ లూకా

*ఉదయ భాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', ఏలూరు, ప॥గో॥జిల్లా*

**ఏలూరు**(ప॥గో॥జిల్లా) : ఏలూరు సమాధుల తోట వ్యవహారం అయోమయంలో ఉంది. పాత కమిటీ చైర్మన్ రాజీనామా చేసినా నగరంలోని క్రైస్తవులు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో సమాధుల తోటలో లావాదేవీలు చూసే వ్యక్తి 'బిగ్ బాస్' అయ్యాడు. చనిపోయిన వారి బంధువులవద్ద ఆయనకిష్టమైనంత సొమ్ము వసూలు చేస్తూ సమాధులపై సొమ్ములు స్వాహా చేస్తున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇచ్చేవారి దగ్గర తీసుకొని ఎటువంటి రశీదులు ఇవ్వకుండా జేబులు నింపుకుంటున్నాడని తెలియవచ్చింది. సమాధుల తోట 'డాన్' లా వ్యవహరిస్తూ శవాలపై సొమ్ములు దిగమింగుతున్నాడని పలువురు చర్చించుకుంటున్నారు.

ఇంత తతంగం జరుగుతున్నా నగరంలోని ఐక్య క్రైస్తవ సహవాసాలు, క్రైస్తవ నాయకులు స్పందించకపోవడం విచారం. వారికి కలిసి వచ్చే అంశాల పైనే ఆసక్తి చూపుతారే తప్ప అందరికీ ఉపయోగపడే విషయాలపై ఆసక్తి చూపరనే విమర్శలు ప్రతి చోటా వినిపిస్తున్నాయి. నగరంలోని క్రైస్తవ నాయకులు వారికి వ్యక్తిగతంగా కలిసి వచ్చే సంఘటనలపై తప్ప స్థానిక క్రైస్తవ సమాజానికి ఉపయోగపడే అంశాలపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమంటున్నారు. ఎన్నో అక్రమాలకు గురవుతున్న ఏలూరు నగర క్రైస్తవుల సమాధుల తోట విషయాలను అక్కడ జరిగే దారుణాలను 'క్రైస్తవ సమాజం' వెలుగులోకి తీసుకు వచ్చిన విషయం పాఠకులకు విధితమే. దీనిపై జిల్లా అధికారులు కూడా స్పందించి విచారణ చేశారు. దీనితో కమిటీ కంగారు పుట్టి దానిలో కొందరు కీలక వ్యక్తులు తమ పదవులకు రాజీనామా కూడా చేశారు. కాగా కమిటీలోవున్న మిగతా వారు నేటి వరకు స్పందించకపోవడం కదు విచారమని క్రైస్తవులంటున్నారు.

అయితే ఇటీవల నగరంలోవున్న 'సేవకుల అసోసియేషన్', 'పాస్టర్స్ కౌన్సిల్' సంయుక్తంగా సమాధుల తోట విషయమై చర్చించాలని నూతన కమిటీ ఏర్పాటు చేయాలనే తలంపుతో సభ్యులంతా తీర్మానం చేసి ఒక అవగాహనకు వచ్చారు. విషయమంతా ఒక కొలిక్కి వచ్చిందని భావించారు. మళ్ళీ ఈ విషయం తెరమీదికి తెచ్చిన నాధుడు లేడు. రాజీనామా పత్రం స్వీకరించిన స్థానిక బిషప్ కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఆరోజు రాజీనామా పత్రాలను మాత్రం స్వీకరించారే తప్ప తదుపరి చర్యలు ఏమీ చేపట్టకపోవడం గమనార్హం. నగరంలో వివిధ డినామినేషన్లకు చెందిన 150 సంఘాల వరకు ఉన్నాయి. సామాన్య, పేద క్రైస్తవులకు నష్టాన్ని కలిగించే ఈ విషయంపై ఈ సంఘాలకు చెందిన నాయకులు పెద్దలు దృష్టి పెట్టాలని విశ్వాసులు కోరుకుంటున్నారు. ఇతర విషయాలపై ఉన్న శ్రద్ధ అందరికీ కలిసి వచ్చే ఈ విషయమై లేకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొందరైతే ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన 'క్రైస్తవ సమాజం' పత్రికపై తమ స్థాయిని మరచి, బొత్తిగా దేవుని భయం కోల్పోయి మాట్లాడుతున్నారు. ఇంకొందరైతే దేవుని పనిని పక్కన పెట్టి పత్రికపై బురద జల్లే కార్యక్రమమే ప్రధానంగా పెట్టుకొని నగరంలోని కొందరు పెద్దల వద్దకు వెళ్ళి, పత్రిక నిమిత్తం, పత్రిక ప్రతినిధి నిమిత్తం దుష్ప్రచారం చేయడం విచారకరం. ఇదిలా ఉంటే ఓ అడుగు ముందుకేసి ఓ కుర్ర పాస్టరు ఏకంగా సంఘంలోనే బహిరంగంగా విమర్శలు చేస్తున్నాడు. వాస్తవాలపై విశ్వాసులకు అవగాహన కల్పిస్తున్నందుకే ఇలా ఆక్రోశం వెళ్ళగక్కుతున్నారంటే ఆశ్చర్యంగా వుంది. వీరిని మాత్రం దేవుడు తప్పక లెక్క అడుగుతాడనే విషయం విస్మరించకుండావుంటే చాలు. ఏది ఏమైనా ఏలూరు క్రైస్తవులందరికీ చెందిన సమాధుల తోటను కాపాడుకోవలసిన నైతిక బాధ్యత సేవకులందరిపై ఉంది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పరంగా కూడా ఆశించినంత సహకారం ఉండదనేది రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను బట్టి ఇట్టే అవగతం చేసుకోవచ్చు. మన అసమర్థత కారణంగా దేవుని బిడ్డల చేతిలో ఎంతో క్రమబద్ధంగా నిర్వహించబడాల్సిన సమాధుల తోట రెవెన్యూ వాళ్ళు హస్తగతం చేసుకునే పరిస్థితులు కానవస్తున్నాయి. ఇప్పటికైనా దేవుని దాసులు స్పందించి ఏదో ఒక నిర్ణయం తీసుకోకపోతే భవిష్యత్తులో క్రైస్తవుల సమాధుల తోట అన్యాక్రాంతానికి గురికాక తప్పదు. మొట్టమొదట నగరంలోని సేవకులంతా ఒకే త్రాటిమీద నిలబడితే సమస్యకు పరిష్కారం దానంతట అదే దొరుకుతాదనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది. ఇప్పుడు నగరాలలో సేవకుల మధ్య ఐక్యత చేకూరాలంటే ముందు 'ఐ'(నేను) అనేది పక్కన పెట్టాలి. అప్పుడే సమైక్యత ఏర్పడుతుంది.

ఇదిలావుంటే 2వ సమాధుల తోట గత ఏడాది నుండి జల దిగ్భంధంలో ఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. ఎట్టకేలకు స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రోద్భలంతో మట్టి పూడ్చుడానికి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు టెండర్లు పిలిచినా ఎవ్వరూ ముందుకు రాలేదు. మొదటి సమాధుల తోట సమాధులతో నిండిపోవడంతో రెండవ దానిలో పాతిపెట్టాలి. కాగా అదంతా నీరు నిలబడి మునిగిపోవడంతో విశ్వాసులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అసలు ఇంత తతంగం జరుగుతున్నా స్థానిక సేవకులు ఏమాత్రం స్పందించకపోవడం చాలా విచారం, పోనీ ఎవరైనా ముందుకు వచ్చి చేసినా వారికి ఎవ్వరూ మాట సాయం కూడా చెయ్యరు. పైగా వీరంతా ఐక్యతల కోసం, సహోదర ప్రేమ కోసం పదే పదే ప్రసంగాలు గుప్పించేస్తారు. ఏదిఏమైనా క్రైస్తవులలో ఐక్యత నేతి బీరకాయలో నెయ్యి చందంగా నిలిచిందనడానికి ఇదో గొప్ప నిదర్శనం. మనలో మనకి అంతర్గత కలహాలు ఉండడం మూలంగానే మన స్థాయి పెరిగే అవకాశం లభించడం లేదన్నది అక్షర సత్యం. ఇప్పటికైనా నాయకులన్నవారు పూనుకుని ఈ సమాధుల తోట వ్యవహారాన్ని చక్కదిద్దుకోకపోతే భవిష్యత్తులో పూడ్చిపెట్టుకునే స్థలం కూడా క్రైస్తవులకు మిగలదన్నది వాస్తవం.

ఏ విద్యార్హత లేకపోయిన C.Th. తో ప్రారంభించి D.D. వరకు చేయవచ్చును.

**ది హెబ్రోను బైబిల్ కాలేజ్ ఆఫ్ థియాలజి**

**THE HEBRON BIBLE COLLEGE OF THEOLOGY**

Approved by The Hebron Open University of Christian Research and Training.
Govt. Regn. No. 138/06, (Autonomous) India and International USA

**C.Th., B.Th., B.D., M.Div., M.Th., D.D., & Ph.D.,**

ఇంటివద్దనే వుండి ఎవరి పనులు వారు చేసుకుంటూ పోస్ట్ ద్వారా చేయుటకు పైన వివరించిన (కరస్పాండెన్స్ కోర్సులు) కలవు. ఏ బేధంము లేకుండ వారి వారి అర్హతను బట్టి ప్రతి ఒక్కరు తక్కువ ఫీజులతో చేయుటకు అనుకూలమైన బైబిల్ కోర్సులు మరియు మేరేజి లైసెన్స్ అప్లై చేయుటకు కావలసిన అర్హతకు మరియు "ఆర్డినేషన్ సర్టిఫికెట్" కావలసినవారు రూ.100/- లు యం.ఓ. చేసి అప్లికేషన్ ఫారం మరియు వివరములు పొందగలరు.

**127 దేశాలలో గుర్తింపు కలిగిన యూనివర్సిటీ నుండి ఎఫిలియేషన్ కలిగివున్నది.**

వివరములకు : ప్రిన్సిపల్ / కరెస్పాండెంట్, బ్రదర్. **యం.డబ్ల్యు. జోబ్,** B.A., B.D.,
డోర్ నెం.: 17-6-8/1, ఖాదర్ వీధి, పూర్ణానందంపేట, **విజయవాడ-520 003**
**ఫోన్ : 0866-2576167, సెల్ : 9848150167**

"శ్రమపడకుండా చేసే సేవ సాంఘిక సేవ, అది క్రీస్తు సేవ అనిపించుకోదు. క్రీస్తు కాంతి రేఖలు చూపించలేని మాటలు చీకటిని పెంచుతాయి. ఆయన నీకు ఏది ఇస్తాడో దానిని స్వీకరించు ఏది తీసుకుంటాడో దానిని సమర్పించు. ఎప్పడైతే క్రీస్తును మనలోను, మన ద్వారాను పనిచేయనిస్తామో అప్పడే మన సేవ సార్థకమౌతుంది"-మదర్ థెరిస్సా

"ప్రార్థించెడి పెదవులకన్నా సహాయం చేసే చేతులే మిన్న. రోగులు పీడితులు, అనాధలు మనల్ని వెతుక్కుని రావడం కాదు. మనం వాళ్ళను వెతుక్కుని వెళ్ళాలి. మనకు వాళ్ళకు అడ్డు గోడలున్నాయి. వాటిని కూల్చి వంతెనలు నిర్మించాలి. విశ్వాసమే నా పెట్టుబడి. (1949 సెప్టెబరు 10న ఇన్‌స్పిరేషన్ డే సందర్భంగా మదర్ థెరిస్సా పలికిన మాటలు)

ఆగష్టు 26 మదర్ థెరిస్సా జయంతి. ప్రపంచ వ్యాప్తంగా ఆమె చేసిన సేవలను జ్ఞాపకం చేసుకొంటున్నారు. క్రీస్తు ప్రేమను చేతలలో పంచి, తన జీవితాన్నే ఓ క్రొవ్వొత్తిలా మలచి క్రీస్తు కొరకు ప్రకాశించి అనేక జీవితాలలో క్రీస్తు వెలుగులు నింపిన నీతిమంతురాలు, ధన్య జీవి మదర్ థెరిస్సాను జ్ఞాపకం చేసికొనుట మనకు ఆశీర్వాదకరం.

**ప్రతీ సంఘ నాయకత్వం తమ ఎస్సీ జాబిత సభ్యులకు వాక్యపు కౌన్సిలింగ్ యివ్వాలి, వివరణకై : http://tinyurl.com/29aajua**

**తెలుగు క్రిస్టియన్ హిట్ సాంగ్స్ కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com**

# ALL INDIA CHRISTIAN COUNCIL

TO PROTECT & SERVE

## District Committe - West Godavari



**Bro. Medidi Johnson**
Hon' President



**Bishop Mallipudi Jagjivan**
President



**Rev.Dr.A.Charly John Finny**
Vice President



**Rev. M.J. Prem Kumar**
State Secretary & Dist., Incharge



**Rev.M.Jai Babu**
Vice President



**Pastor Y. John Kumar**
General Secretary



**Rev. Undurthi Raj Kumar**
State Youth Secretary & Dist., Incharge



**Bro. M.Victor Babu**
Treasurer

**SECRETARIES:**
Rev.S.Bhaskar
Rev. B. Ezra Sasthry
Rev. K.Jaya Paul
Rev. Samuel Sunil
Rev. Devasahayam

**JOINT TREASURER :**
Bro. V.Manikyala Rao

**LEGAL CELL CONVENER:**
Bro. C. Gnana Prakash, Advocate

**MEDIA CELL :**
Bro. V. Sam Sudhakar
Bro. Guttula Solomon Dora

బిషప్ యం.వి.రాజు మెమోరియల్ ఫౌండేషన్ &
బిషప్ డా॥ ఎ. జానయ్య గారు- బైబిలు మిషన్ నిర్వహించు

# జిల్లా నాయకుల సదస్సు

**22 నవంబర్ 2010** (సోమవారం ఉ॥9గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు)
**ముదునూరుపాడు స్వస్థత శాల, తాడేపల్లిగూడెం**

ముఖ్య అతిథులు

మోడరేటర్ బిషప్ డా॥ **ఎ. జానయ్య** గారు
అధ్యక్షులు, బైబిల్ మిషన్

సహో॥ **జి. ఆల్ఫ్రెడ్** గారు
రిటైర్డ్ ఐ.జి. ఆఫ్ పోలీస్, హైదరాబాద్

రెవ. **కాండ్రు ప్రభుకుమార్** గారు
స్టేట్ జనరల్ సెక్రటరీ, ఎఐసిసి

మహాబోధి **ఇంగిలాల రామచంద్రరావు** గారు
ప్రముఖ దళిత నాయకులు

సహో॥ **పి.కృపాకర్** గారు
ప్రముఖ దళిత నాయకులు

- ప॥గో॥జిల్లాలోని అన్ని ఎఐసిసి మండల నాయకులు మరియు వారు ఎంపిక చేసిన యూత్ లీడర్స్ విధిగా పాల్గొనగలరు.
- మోడరేటర్ బిషప్ డా॥ ఎ.జానయ్యగారు మరియు ఎఐసిసి జాతీయ, అంతర్జాతీయ బిషప్‌లచే ఇవాంజలిస్ట్, పాస్టర్, రెవరెండ్, బిషప్ ఆర్డినేషన్లు జరుపబడును. ఆర్డినేషన్ కావలసినవారు ముందుగా సంప్రదించండి

ఆహ్వానించువారు : ఎఐసిసి జిల్లా కమిటీ
బిషప్ **యం. జగ్‌జీవన్** గారు
జిల్లా అధ్యక్షులు, ఎఐసిసి, ప॥గో॥జిల్లా
వివరాలకు :9491718283, 9948161007



ఆంగ్ల-తెలుగు అనువాద చక్రవర్తి, ప్రముఖ దైవజనుడు రెవ. డా॥ఇ.సువార్తరాజు 50వ జన్మదిన (గోల్డెన్ జూబిలీ సెలబ్రేషన్) వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి ఆయన అభిమానులు, స్నేహితులు, విశ్వాసులు, బంధువులు పెద్ద సంఖ్యలో విచ్చేసారు. (పూర్తి సమాచారం 13లో)

ఇవాంజలిస్ట్ గండి పాల్ దేవదాస్ తల్లి దండ్రుల సంస్మరణ సభలో

# దైవ సేవకురాలు సిస్టర్ విమలా రెడ్డికి ఘన సన్మానం

లూథరన్ పాస్టర్ లేటు రెవరెండ్ గండి సమూయేలు సతీమణి శ్రీమతి మరియమ్మ 32వ సంస్మరణ సందర్భంగా ప॥గో॥జిల్లా తాళ్ళపూడి మండలం వేగేశ్వరపురం లూథరన్ చర్చి ప్రాంగణంలో వారి జ్యేష్ట కుమారుడు ఇవాంజలిస్ట్ గండి పాల్ దేవదాస్ నిర్వహించిన సువార్త సభలకు సిస్టర్ బి.విమలారెడ్డి ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసి వాక్యమందించారు. *'క్రైస్తవ విశ్వాసం క్రియాసహితంగా ఉండాలి' శీర్షికన పూర్తి వివరాలు 12వ పేజీలో....*



**ఫోటో మేటర్ : సిస్టర్ విమలా రెడ్డిని సత్కరిస్తున్న శ్రీమతి సరోజని, సభనుద్దేశించి మాట్లాడుతున్న ఇవాంజలిస్ట్ గండి పాల్ దేవదాస్**


కీర్తన 133:1

## తణుకు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్

Regd. No.: 226/2010

| ప్రెసిడెంట్ : | సెక్రటరి : | ట్రెజరర్ : |
|---|---|---|
| రెవ. డా॥ హారెత్ బి. మల్లిపూడి | రెవ. డా॥ జి.ఎస్. హనోకు | బ్రదర్ ఎన్. సునీల్ కుమార్ |
| Cell: 9440104543 | Cell: 9441257452 | Cell: 9000477773 |
| ఉపాధ్యక్షులు : | సహాయ కార్యదర్శి : | ఉపకోశాధికారి : |
| రెవ. ఎస్. సామ్యేల్ | బ్రదర్ వి. జాన్ మోజస్ | పాస్టర్ ఎస్. స్టాన్లీ వెస్లీ |
| Cell: 9959563051 | Cell: 9440538655 | Cell: 9959563584 |

కార్యవర్గ సభ్యులు :

| | | |
|---|---|---|
| రెవ. ఎ.జీవాధరరావు | పాస్టర్ కె. జాన్ | పాస్టర్ కె.బ్లెసింగ్‌రాజు |
| Cell: 9951550015 | Cell: 9959260375 | Ph.: 08819 243261 |
| పాస్టర్ యం.యేసురత్నం | పాస్టర్ వి.నతానియేలు | పాస్టర్ కె.జోసఫ్ వినుతికుమార్ |
| Cell: 9491718462 | Cell: 9908714570 | Cell: 9393044117 |
| పాస్టర్ వి.విజ్ఞానరావు | సిస్టర్ పి.భారతిలక్ష్మి | సిస్టర్ యం.వరలక్ష్మి(రిబ్కా) |
| Cell: 9652491940 | Cell: 9290085426 | Cell: 9948027330 |





ఆత్మదీపం

ప్రతి శనివారము ఉ॥ 9 నుండి 9:30 వరకు శుభవార్త టి.వి.ఛానెల్‌లో...

Subhavaartha

E. GNANA PRAKASH, Advocate

NARSAPUR-534 275



## ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్

aicc

గణపవరం మండల నూతన కమిటీ



Hon' President : Rev. Dr. Bishop **A. Johnayya**
President : Rev. Dr. **A. Charley John Finny**
Vice President : Rev. **R. Solman**
Secretary : Rev. **K. Augusteen** | Treasurer : Rev. **J. Devid Raju**
Jt. Secretary : Rev. **N. Abraham** | Jt. Treasurer : **Rev. V. Wilson**



"బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయన (క్రీస్తు) యందే గుప్తములైయున్నవి" - బైబిల్

## క్రీస్తు సువార్త సభలు

ప్రతి రోజు సా॥ 6:30 గం॥లకు

2010 నవంబర్ 1,2,3 (సోమ,మంగళ,బుధవారములు)

శ్రీ కొండాల వెంకటప్పారావు గారి ఓపెన్ థియేటర్ (బస్ స్టేషన్ ప్రక్కన) పాలకొల్లు



వాక్యోపదేశకులు : రెవ. డా॥ ఎడ్వర్డ్ విలియమ్స్ గారు

T.V.9 నిరీక్షణ కార్యక్రమ ప్రసంగికులు, బెంగుళూరు

అందరికీ ఆహ్వానము

ఆహ్వానించువారు : పాస్టర్ ఎమ్. కరుణాకర్ మరియు ...

సెల్ : 9866847104, 9293940160



## ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్

aicc

ఆచంట మండల నూతన కమిటీ



| | | |
|---|---|---|
| Rev. **G.Thimothy Raju** | Rev. **B.David Raju** | Pastor **TSN Murthy** |
| Constituency Incharge | President | Hon'President |



| | | | |
|---|---|---|---|
| Rev. **V.Samuel** | Ps. **Y.Jashuva** | Ps. **P.Shekhar Babu** | Ps. **G.Raju** |
| Secretary | Vice President | Treasurer | Jt.Treasurer |



# ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ - నర్సాపురం మండల నూతన కమిటీ

## ALL INDIA CHRISTIAN COUNCIL (AICC)- NARSAPUR MANDAL COMMITTEE



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| బిషప్ డా॥ బి.సుగుణరావు | అపో॥ కె. ఏలియారాజు | బ్రదర్ వి.శ్యామ్ సుధాకర్ | మినిస్టర్ సిహెచ్ జాన్‌బాబు | సహో॥ నల్లిమిల్లి జోసెఫ్ | రెవ. బి.సామ్యేల్ జాన్ | డా॥ జి. సుగుణరావు | బ్రదర్ వి. జక్కరయ్య | పాస్టర్ పి. బుజ్జిబాబు |
| గౌరవ అధ్యక్షులు | అధ్యక్షులు | కార్యదర్శి | కోశాధికారి | కన్వీనర్ | ఉపాధ్యక్షులు | ఉపాధ్యక్షులు | ఉపాధ్యక్షులు | ఉపాధ్యక్షులు |

# ఏలీషాను మరిపించిన ఆర్చ్ బిషప్ మారంపూడి జోజి

**(మొదటి పేజీ తరువాయి)** అనంతరం ఆదివారం జోజి భౌతిక దేహాన్ని విజయవాడ లోని గుణదలకు తరలించి అక్కడ ప్రజల సందర్శనార్థం ఉంచి మరునాడు సోమవారం రోమన్ కథోలిక్ బిషప్‌లు, రెవరెండ్‌లు, ఫాదర్‌లు, మఠకన్యలు, వేలాది ప్రజలు సమక్షంలో భూస్థాపన కార్యక్రమం జరిపించారు.

తిన్నవారికి రుచి, దిగినవారికి లోతు తెలుస్తుందన్న చందంగా తాను కడు పేదరికంలోని కుటుంబం నుండి అంచెలంచెలుగా అగ్ర పీఠాధిపతి స్థాయికి ఎదిగినప్పటికీ పేద క్రైస్తవుల పట్ల మక్కువ ఎక్కువ చూపే బిషప్ మారంపూడి జోజి మృతి ఆర్సీయం వర్గాలకే కాక, రాష్ట్రంలోని లక్షలాదిమందికి తీరని లోటు.

ప॥గో॥జిల్లా భీమవరంలోని ఓ పేద దళిత కుటుంబంలో పుట్టిన బాలుడు సదువు సంధ్యలతో బాటు దైవ భక్తిలో ఎదిగి ఒక పార్ట్‌టైం పాత్రికేయునిగా, గురువు(ఫాదర్)గా, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్‌గా, ఖమ్మం అటు తరువాత విజయవాడ మేత్రాసన పీఠాధిపతిగా, అగ్ర పీఠాధిపతిగా కొనసాగి ఆయా పదవులకు వన్నె తెచ్చిన విశిష్ఠ దైవజనుడు బిషప్ జోజి.

ఎందుకోగాని విజయవాడ వన్ టౌన్ లోని అతి ప్రాచీనమైన సెయింట్ పీటర్స్ కెథడ్రల్ అన్నా, కో కెథడ్రల్ అన్నా, విచారణ లోని వించ్ పేట విశ్వాసులను ప్రత్యేకమైన అభిమానంతో చూచేవారనిపించేది. కో-కెథడ్రల్‌ని కెథడ్రల్ స్థాయికి ఎదగడానికి అవిరళ కృషి చేసేవారు. ఎదిగే కొద్దీ ఒదిగే గుణానికి ప్రత్యక్ష రూపం మారంపూడి జోజి. దాదాపు 120 సంవత్సరాల చరిత్ర గల్గిన మేత్రాసనలో ఎక్కువ శాతం ఇటాలియన్ యూరోపియన్, కొండకచో...తమిళనాడు లేక కేరళ బిషప్‌లు కొనసాగినా విజయవాడ మేత్రాసన తొలి తెలుగు దళిత వ్యక్తి జోజి బిషప్‌గా నియమించబడడం తెలుగు కథోలికల అదృష్టంగా చెపుతుంటారు. బిషప్ జోజికి ముందు తమ్మా జోసెఫ్ చాలా సంవత్సరాలు బిషప్‌గా కొనసాగారు. ఏలియా, ఎలీషా ప్రవక్తల్లాగే తమ్మా జోసెఫ్‌కు జోజికి పేర్లలోను, వ్యక్తిత్వంలోను కొంత దగ్గర పోలికలున్నట్లుగా అనిపిస్తుంది. స్వర్గీయ తమ్మా జోసెఫ్ సమాధి ప్రక్కనే తన మరణానంతరం తనను సమాధి చేయాల్సిందిగా తన వీలునామాలో పేర్కొన్నారు. ఏలియా ద్వారా రెండింతల ఆత్మను ఎలీషా పొందుకున్నట్లుగా (II రాజులు 2:9) మారంపూడి జోజి అగ్రపీఠాధిపతి(ఆర్చ్ బిషప్) గా వర్థిల్లారు. దేవుని సేవతోబాటు సామాజిక సేవలోను ముందుండేవారన డానికి నిదర్శనం- మూడు దశాబ్దాల క్రితం నిలువ నీడ లేని నిరుపేదలకు ఇళ్ళు కట్టించిన పుణ్య ఫలం కాబోలు నాటి నుండి నేటి వరకు విజయవాడలో ఆ ప్రాంతం జోజి నగర్‌గా విరసిల్లింది.

**ఆర్చ్ బిషప్ జోజి తో 'క్రైస్తవ సమాజం' విజయవాడ ప్రతినిధి బ్రదర్ రత్నం ఫ్రాన్సిస్ జ్ఞాపకాలు :**

వించిపేట విచారణ సంఘస్తుల కోరిక మేరకు సెయింట్ పీటర్స్ కెథడ్రల్ లోను, వేళంగి మాత కమ్యూనిటీ హాల్‌లోను జోజి తండ్రికి బ్రదర్ రత్నం ఫ్రాన్సిస్ స్వయంగా సన్మాన పత్రం వ్రాయడమే కాక సభాముఖంగా చదివి ఆయనకు అందజేసే భాగ్యాన్ని దేవుడు ఆయనకు అందజేశాడు.

దివంగత ఆర్చ్ బిషప్ మారంపూడి జోజి గురించి వివరించాలంటే ఎంతో ఉంది. ఏదిఏమైనా ఆయన ఈ లోకంలో కళ్ళు మూశారు. పరలోకంలో కళ్ళు తెరుస్తారన్నది వాస్తవం. జాతస్య మరణం-ధృవం. పుట్టుట గిట్టుటకే. యెహోవా భక్తుల మరణం ఆయన దృష్టికి విలువగలది (కీర్తన. 116:15) ఆమేన్.

# బిఎస్ఎన్ఎల్ పెండింగ్ బకాయిలకు రాయితీలు

పెండింగ్‌లోవున్న బకాయిలకు బిఎస్ఎన్ఎల్ రాయితీలు ప్రకటించింది. ఏడాది పైబడి పెండింగ్‌లో ఉన్న బకాయిలకు పది శాతం, రెండు నుంచి మూడేళ్ళు ఉన్న బకాయిలకు 20 శాతం రాయితీ, మూడేళ్ళపైబడి ఉన్న బకాయిలకు 25 శాతం రాయితీ ఇస్తున్నామని, వినియోగదారులు దీనిని వినియోగించుకోవాలని బిఎస్ఎన్ఎల్ జీఎం ఎల్ అనంతరామ్ తెలిపారు. బ్రాడ్ బ్యాండ్ డిఫాల్టర్లకు సమాధాన్ స్కీము అమలు చేస్తున్నామని, బకాయిలో డిసౌంట్ కూడా ఇస్తున్నామని ఆయన తెలిపారు.




- 'క్రైస్తవ సమాజం' ఏలూరు ప్రతినిధి డి.ఉదయభాస్కర్‌కు రోడ్డు ప్రమాదంలో విరిగిన ఎముకలు త్వరగా అతుకుకొని, సంపూర్ణ స్వస్థత కలుగునట్లు.
- ప॥గో॥జిల్లా, నర్సాపురం క్రిస్టియన్‌పేటకు చెందిన యౌవనస్తుడు యం. శేఖర్‌కు యాక్సిడెంట్‌లో విరిగిన కాలు త్వరగా అతుకుకొని సంపూర్ణస్వస్థత కలుగునట్లు మరియు మారుమనస్సు కొరకు
- ప॥గో॥జిల్లా నర్సాపురం గాంధీనగర్-2 వాస్తవ్యులు మరియు (లేటు) గోపాల కృష్ణ సతీమణి, ఆంథోని తల్లి సెప్టెంబరు 25వ తేదిన మృతి చెందారు. వారి కుటుంబ ఆదరణ, ఓదార్పు కొరకు
- రాష్ట్రంలో రకరకాల విష జ్వరాల బారినపడి తీవ్ర అనారోగ్యానికి గురవుతున్న ప్రజలం దరి కొరకు మరియు అనారోగ్యకర వాతావరణం తొలగిపోవునట్లు
- కృష్ణా జిల్లా, ఆత్కూరు 'టీన్ మిషన్ ఇండియా' వ్యవస్థాపకులు రెవ. పులిపాక సుధాకర్ సంపూర్ణ ఆరోగ్యం నిమిత్తం.
- ఏలూరు మన్నా చర్చి సంఘ కాపరి రెవ. యం.ఎలీషా రాజు ఆరోగ్యం నిమిత్తం.
- అక్టోబరు 7వ తేదిన మేఘన స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించబోయే వైద్య శిబిరం నిమిత్తం. విజయవాడ 'విజయ హెల్త్ ఇనిస్టిట్యూట్' నిమిత్తం. వ్యవస్థాపకులు అర్జునరావు పరిచర్యల నిమిత్తం.
- డీఎస్సీ 2008 లో అర్హులైన అభ్యర్థుల ఎంపిక నిమిత్తం.
- హైదరాబాద్ నివాసి బి. కృపా సాత్వీకమ్మ సంపూర్ణ ఆరోగ్యం నిమిత్తం.
- ఏలూరులో బిషప్ జాన్ ములగడ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సిటీ హెల్త్ సెంటర్ ద్వారా అనేక మంది వైద్య సేవలు పొందుకొను నిమిత్తం.
- ఏలూరు కర్మేలు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, శుభవార్త టి.వి వర్తమానికులు రెవ. ఎబినేజర్ ఆరోగ్యం నిమిత్తం.
- 'యేసే పరిష్కారం' టి.వి. పరిచర్య నిరాటంకంగా కొనసాగునట్లు.
- ఏలూరులో పాస్టర్లంతా ఒకే సహవాసంగా ఏర్పడునట్లు. సేకుల మధ్య ఐక్యత ఉండేలా.

# ఎఐసిసి కేవలం పాస్టర్లు, సువార్తికులదే కాదు క్రైస్తవులందరిదీ

## క్రైస్తవులంతా దీనిలో చేరాలని పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షులు జుహాని

లయన్ జానీ రాయ్,ప్రత్యేక ప్రతినిధి,'క్రైస్తవ సమాజం',రాజమండ్రి,తూ॥గో॥జిల్లా

'ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్' (ఎఐసిసి) తూర్పుగోదావరి జిల్లా కోర్ కమిటీ ఈ నెల 4వ తేది ఉదయం 10 గంటలకు రాజమండ్రిలోని సెయింట్ దేవదాస్ చర్చిలో సమావేశమయ్యింది. రాజమండ్రి ఎఐసిసి అధ్యక్షులు రెవ. డా॥ఎన్.విజయరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తూర్పు గోదావరి జిల్లా ఎఐసిసి అధ్యక్షులు రెవ. రైమో జుహాని హాలోనెన్ అధ్యక్షతవహించారు. ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి కాండ్రు ప్రభుకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధ్యక్షులు రెవ. జుహాని మాట్లాడుతూ జిల్లాలో ఎఐసిసి నిబలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, మండల, డివిజన్, రీజన్లవారీగా కమిటీలను ఏర్పాటు చేసి, నాయకులను త్వరితగతిని నియమిస్తున్నామని, త్వరలోనే జిల్లా స్థాయి భారీ సమావేశం ఏర్పాటుచేసి కమిటీలను ప్రకటిస్తామన్నారు.



అందరికీ అందుబాటులో వుండేలా రాజమండ్రిలో ఒక ఆఫీసు ఏర్పాటు చేస్తున్నామని, ఉదయం 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు ఆఫీసు పనిచేస్తుందన్నారు.

స్త్రీల విభాగం పటిష్ఠపరచుటకు ఆచరణ ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. ఏపీ క్రిస్టియన్ మైనారిటీ సంస్థ ద్వారా రావాల్సిన సంక్షేమ పథకాలను మరియు రాజకీయపరంగా కూడా రావాల్సిన లబ్ధిని వచ్చే విధంగా ఎఐసిసి స్పందిస్తుందన్నారు.

ఎఐసిసి అంటే కేవలం పాస్టర్లు, సువార్తికులకు సంబంధించినది కాదని ఈ సంస్థలో ఎన్నో విభాగాలున్నాయని, క్రైస్తవులైన వారందరూ ఈ సంస్థలో చేరాలని, ఈ విషయమై గ్రామ స్థాయి నుండి అవగాహన కలిగిస్తున్నామన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ప్రభుకుమార్ మాట్లాడుతూ రెవ. జుహాని సేవలు అభినందనీయమని, జిల్లా ఎఐసిసి సమర్థవంతమైన సేవలందిస్తుందని, గ్రామ స్థాయి వరకూ అవగాహన కల్పించడం అనేది ఎంతో ప్రాముఖ్యమని, కమిటీ సభ్యులు ఎఐసిసి పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. తూ॥గో॥జిల్లా జనరల్ సెక్రటరీలుగా నూతనంగా ఎన్నుకోబడిన రెవ. డా॥ డేనియల్ పాల్ మరియు రెవ.డా॥ఎన్. విజయరాజులకు కమిటీ సభ్యులు, చర్చి మెంబర్లు అభినందనలు తెలిపారు.

ఈ సమావేశంలో బి.గాబ్రియేల్, రెవ. డా॥ కె.విజయ కుమార్, రెవ. షారోన్‌రాజు, రెవ. టి.విక్టర్, రెవ.డా॥ ఎస్.జార్జ్‌బాబ్, రెవ. మోజెస్ బాబు, రెవ. బిహెచ్. వి.మూర్తిరాజు మరియు జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడి, జిల్లా స్త్రీల విభాగం సభ్యులు పాల్గొన్నారు.


**మీ ప్రాంతంలో 'క్రైస్తవ సమాజం' పత్రికను పరిచయం చేయండి.**

**వివరాలకు : ఎడిటర్, 'క్రైస్తవ సమాజం',**

**11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం - 534 275**

**ప॥గో॥జిల్లా. సెల్ : 9963069484**


## పుస్తక పరిచయం

ENGLISH - తెలుగు

BI-LINGUAL & STRUCTURAL METHOD
ద్విభాష & నిర్మాణాత్మక పద్ధతి

PRELIMINARY LEVEL సిద్ధపాటు స్థాయి

**TYNDALE ENGLISH**
**టిండేల్ ఇంగ్లీష్**

PRASAD BABU NITTA ప్రసాద్ బాబు నిట్టా

**FUNDAMENTAL GRAMMAR**
**SPOKEN ENGLISH**
**IDIOMS & MUCH MORE**

ప్రాధమిక వ్యాకరణము
వ్యవహారిక(మాట్లాడే) ఆంగ్లము
భాషా సంప్రదాయాలు& ఇంకా అనేకము

A BOOK WITH TRANSLATION AND TRANSLITARATION
తర్జుమా మరియు అనుకరణతో కూడిన పుస్తకము
GO TO OUR HIGHER LEVEL BOOK TO GET FLUENCY IN ENGLISH
ఇంగ్లీష్‌లో ధారాళతకొరకు మా ఉన్నత స్థాయి పుస్తము చదవండి

ABOUT THE BOOK AND AUTHOR

Mr. Prasad Babu is a scholar of both classical and modern English. He promoted a new order of the practical English; it has been put forth, which is suitable for learners at the all levels and Vocational Students too. You can found references, example sentences based on the English Language, reflecting contemporary usage. Clear simple definitions with illustrations of difficult words, coverage of idioms and phrasal verbs. It is designed to help students make the breakthrough from a basic survival vocabulary to greater spoken English and confidence with the written word. Phonetics, spellings and IPA (International Phonetic Alphabet) reference are well. I appreciate his great effort in this work and most useful to the pupils and pedagogy.

ఈ పుస్తకము, రచయితనుగూర్చి

శ్రీ ప్రసాద్ బాబు నిట్టా ఉన్నత, నవీనమైన ఆంగ్ల భాషలో మేధావి. ఆంగ్ల భాషను కార్యరూపము చేయుటకు ఈయన ఒక క్రొత్త క్రమమును తెచ్చారు; వృత్తి విద్యా కోర్స్ ఇతర అన్ని స్థాయిల విద్యార్థులకును తగినట్లుగా ఇది ముందుకు తీసుకొని రాబడింది. సమకాలీన సంభాషణను ప్రతిబింబింపచేసే వివరణ మరియు వచనాలు ఈ ఆంగ్ల భాషా పుస్తకములో నీవు కనుగొనగలవు. క్లిష్టపదాల వివరణతో కూడిన స్పష్టమైన, తేలికపాటి నిర్వచనాలు, ఇడియమ్స్ మరియు ఫ్రేజల్ వెర్బ్‌లు ఇవ్వబడ్డాయి. విద్యార్థులు ప్రాథమిక పదజాలము మొదలుకొని, ఆంగ్లము మాట్లాడగలిగేంత స్థాయివరకు సహాయపడునట్లు ఇది వ్రాత పూర్వకముగా చిత్రీకరించబడింది. ఫొనెటిక్స్, స్పెలింగ్స్ మరియు అంతర్జాతీయ ఫొనెటిక్ ఆల్ఫాబెట్ ఇవ్వబడ్డాయి. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, బహుగా ఉపయోగపడు గొప్ప ప్రయత్నముతో కూడిన ఈపనిని నేను అభినందిస్తున్నాను.

Editor: Rev. K. Chaitanya Kumar, M.A. Phil., M.A. Edu., M.Min.
Founder & President : Church for the Distant Ministries
RAJAHMUNDRY- 533 105, S- India

GRACE PUBLICATIONS Rs. 110/-

ADDRESS:
Rev. Prasad Babu Nitta, M.A.
The Resurrection Ministries
C/o B.V.Prasad Rao, Correspondant
# 7-209, Balagi Nagar,
Venkatapuram., Chataparru Raod,
Eluru- 534 001 W. G. District,
A.P., S-INDIA., Cell: 9441640233
pbnitta@gmail.com




WILLIAM TYNDALE
THE MAN OF GOD

## ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ పోలవరం మండల కమిటీ



రెవ. బి. షాలేం రాజు, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్

రెవ. ఎ. రత్నరాజు, గౌ॥ అధ్యక్షులు
రెవ. మేషెక్ బాబు రొక్కాల, సెక్రటరీ
డా॥ పి.జె. సుధాకర్, ప్రెసిడెంట్
పాస్టర్ కె. ఆంద్రేయ, జాయింట్ సెక్రటరీ
రెవ. కె. డేవిడ్ రాజు, వైస్ ప్రెసిడెంట్
పాస్టర్ ఓ. జాన్ బాబు, ట్రెజరర్

**ప్రతీ సంఘ నాయకత్వం తమ ఎస్సీ జాబిత సభ్యులకు వాక్యపు కౌన్సిలింగ్ యివ్వాలి, వివరణకై : http://tinyurl.com/29aajua**

**తెలుగు క్రిస్టియన్ హిట్ సాంగ్స్ కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com**

## రాజమండ్రిలో మొట్టమొదటిసారిగా ప్రార్థనా గోపురానికి టోల్ ఫ్రీ నెంబరు

రాష్ట్ర వ్యాప్తంగా ఎవరైనా ఉచితంగా తమ ప్రార్థనావసరతలు ఫోన్ ద్వారా తెలియజేసుకునేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబరు సదుపాయాన్ని కలుగజేసినట్లు క్రైస్ట్ బాప్టిస్ట్ మరియు ప్రార్థనా గోపురం నిర్వహకులు రెవ. టి.ఆర్థర్ ప్రసాద్ తెలిపారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోనే ఈ విధమైన సదుపాయం క్రైస్తవులకు మొట్టమొదటిదని ఆయన అన్నారు. ప్రార్థన అవసరతలను ప్రతి రోజు ఏ సమయంలోనైనా 18004252291 నెంరుకు ఫోన్ చేసి తెలియజేయవచ్చున్నారు. తమ ప్రార్థనా బృందంవారు నిరంతరం ప్రార్థిస్తారని ఆయన తెలిపారు.

## 'విన్ అవర్ నేటివ్' ఆధ్వర్యంలో ఆశీర్వాదకరంగా ముగిసిన ఉపవాస కూడికలు

ప॥గో॥జిల్లా ఏలూరు శివారు సత్రంపాడు గ్రామంలో ఉన్న క్రైస్తవ సేవా సంస్థ 'విన్ అవర్ నేటివ్స్' ఆధ్వర్యంలో స్థానిక గెత్సెమనె ప్రార్థనా మందిరంలో ఈ నెల 27,28, 29 తేదిలలో ప్రత్యేక ఉపవాస కూడికలు ఎంతో ఆశీర్వాదకరంగా జరిగాయి. ప్రతి ఏడాది ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ కూడికలలో ప్రముఖ ఉజ్జీవ ప్రసంగికులు డా॥ ఎం.సి. నూటన్‌బాబు, 'యేసే పరిష్కారం' టి.వి.వర్తమానికులు కారుపాటి శాంతి సాగర్ అద్భుతమైన వర్తమానాలందించారు. ఈ కూడికలలో పాల్గొన్నవారంతా ఆత్మీయంగా ఎంతగానో బలపడ్డారని నిర్వహకులు మరియు 'విన్ అవర్ నేటివ్' అధినేత రెవ. జీవన్ కుమార్ తెలిపారు.

# ప్రభువునందు నిద్రించిన రెవ. జాన్ ఎలీషా

## ఘన నివాళులర్పించిన ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్



అగాపే లవ్ కేర్ మినిస్ట్రీస్ డైరెక్టర్, తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి వైయంసిఎ ప్రెసిడెంట్ రెవ. ఎస్.ఎ జాన్ ఎలీషా(58) ఆగష్టు 8వ తేదిన ప్రభువునందు నిద్రించారు. అగాపే లవ్ కేర్ మినిస్ట్రీస్ ద్వారా వీరు ఏజన్సీ ప్రాంతాల్లో సేవకులను బలపరుస్తూ, మరిముఖ్యంగా వికలాంగులకు వీల్ చైర్స్ అందించి పలు సేవా కార్యక్రమాలు చేశారు. జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్‌లో చురుకైన పాత్ర పోషించి, రాజమండ్రి క్రైస్తవులకు సేవలందించారు.

రెవ. ఎలీషా అంతిమ యాత్రలో పాస్టర్స్ ఫెలోషిప్ రాష్ట్ర అధ్యక్షులు రెవ.డా॥ ప్రతాప్ సిన్హా, రెవ. డా॥ డేనియల్ పాల్, రెవ. జుహాని హాలోనెన్, రాజమండ్రి మరియు జిల్లా పాస్టర్స్ పాల్గొని నివాళులర్పించారు.

అనంతరం ఆగష్టు 12వ తేదిన రాజమండ్రి బైబిల్ ప్లేస్ ఆవరణలో రెవ. జాన్ ఎలీషా జ్ఞాపకార్థ కూడిక ఘనంగా జరిగింది. ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ రాష్ట్ర అధ్యక్షులు రెవ. డా॥ ప్రతాప్ సిన్హా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్త మరియు బెంగుళూరు తదితర ప్రదేశాల నుండి క్రైస్తవులు, క్రైస్తవ నాయకులు తమ సంతాప సందేశాన్ని తెలియజేయడానికి తరలివచ్చారు.

ఈ సందర్భంగా రెవ. ప్రతాప్ సిన్హా మాట్లాడుతూ ఏ కార్యక్రమమైనా మరి ముఖ్యంగా ఏ కుటుంబమైనా తమ సభ్యుని కోల్పోతే వారిని ఓదార్చడానికి, సహకరించడానికి హాజరయ్యే మొట్టమొదటి వ్యక్తి రెవ.ఎస్.ఎ.జాన్ ఎలీషాయే అన్నారు. రాజమండ్రి వైయంసిఎ ప్రెసిడెంట్‌గా, రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ మెంబర్‌గా, స్క్రిప్చర్ యూనియన్ రాజమండ్రి చాప్టర్ ప్రెసిడెంట్‌గా, రాజమండ్రి పాస్టర్స్ ఫెలోషిప్ జాయింట్ సెక్రటరీగా నిర్విరామ సేవలందించారని, అలాంటి వ్యక్తి మృతి తమకు తీరని లోటన్నారు. రెవ.డా॥ స్వతంత్ర కుమార్ మాట్లాడుతూ ఎస్.ఎ జాన్ ఎలీషా అంటే షేక్ అబ్దుల్లా జాన్ ఎలీషా అని, వారి తండ్రి షేక్ అబ్దుల్లా జోనా. వారు ముస్లిం కుటుంబం నుండి ప్రభువును అంగీకరించారన్నారు. తనకు బాల్య మిత్రుడైన జాన్ ఎలీషాను తామంతా చిన్ని అని పిలుస్తామని, తామందరిలో చిన్ని చిన్నవాడుగాని, చాలా తెలివైనవాడన్నారు. ఏజన్సీలో ఎంత దూరమైనా స్కూటర్‌పైనే వెళ్ళేవాడని, తన ఆఖరి గడియ వరకు ప్రస్తుతం చింతూరులో నిర్మిస్తున్న చర్చి కొరకే ఆలోచించాడని,అది పూర్తవ్వాలని ఆరాటపడ్డాడని తెలిసింది, అది మధ్యలో ఆగిపోదు దాని విషయమై తాను, రెవ. ప్రతాప్ సిన్హా ఒక నిర్ణయం తీసుకొని తామే స్వయంగా ఆ చర్చిని నిర్మిస్తామన్నారు. దీనికి రెవ. ప్రతాప్ సిన్హా అంగీకారం వ్యక్తం చేశారు.

తదుపరి రెవ. ఆర్థర్ ప్రసాద్ మాట్లాడుతూ రెవ. జాన్ ఎలీషాను ఎంతో మంచి ఆర్గనైజర్ అని, అలాగే ఆయన కింగ్ మేకర్ అని చెబుతూ రెవ. జాన్ ఎలీషా కుటుంబాన్ని ఆదుకోవలసిన సమయం వచ్చిందని, దీన్ని నాయకులంతా గుర్తించాలన్నారు. బ్రదర్ మేడిది జాన్సన్ మాట్లాడుతూ రెవ. జాన్ ఎలీషా మంచి కమ్యూనికేటర్ అని రెవ. ప్రతాప్ సిన్హా, రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ గురించిన మంచి సమాచారం మాకు అందించేవారని, ఇప్పుడు ఆ కమ్యూనికేషన్ కట్ అవ్వడం తమకు తీరని లోటు అన్నారు.

రెవ. డేనియల్ పాల్ మాట్లాడుతూ జిల్లా ఫెలోషిప్‌లోగాని, ఏదైనా ఒక క్లిష్ట పరిస్థితి వచ్చినప్పుడు రెవ. ప్రతాప్ సిన్హా ఆ పని చెయ్యడానికి జాన్ ఎలీషాయే సమర్థుడనేవారు. ఆ విధంగానే అయన సమస్య తీర్చేవారని, నాకు తెలియదు, నేను చెయ్యలేననే మాటలు ఆయన వద్ద లేవన్నారు.

రెవ. డేవిడ్ సాల్మన్ మాట్లాడుతూ జాన్ ఎలీషా మృతి వైయంసిఎకు తీరని లోటని ఆయన వైయంసిఎలో 25 సంవత్సరాలు నాయకులుగా ఉన్నారని, తనకు ఒక అన్నగా ఉండి వైయంసిఎలో నడిపించేవారన్నారు.

రెవ. మోజెస్ బాబు మాట్లాడుతూ రెవ. జాన్ ఎలీషా మృతి జిల్లా ఫెలోషిప్‌ను కుదిపివేసిందని, భవిష్యత్తులో ఆయన లేని జిల్లా సమావేశాలు ఊహించడం బాధాకరమన్నారు.

రెవ. డా॥ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జాన్ ఎలీషా తనకు బాల్య మిత్రుడని తామంతా కలిసిన ప్రతిసారి నా సమాధి కార్యక్రమం కూడా నీవే దగ్గరుండి చేయాలని తాను అనేవాణ్ణి. కాని తానే ఈ కార్యక్రమానికి రావడం అనేది తనను కృంగదీసిందన్నారు. దేవుని పనిలో ఎక్కువగా ఏజన్సీ ప్రాంతాల్లో ఉండటం వలన, ప్రభువు పనిలోనే మృతినొందినందుకు గర్విస్తున్నానన్నారు.

# ఘనంగా జరిగిన రెవ. డా॥ సువార్తరాజు 50వ జన్మదిన వేడుక

*లయన్ జానీ రాయ్, ప్రత్యేక ప్రతినిధి, సామర్లకోట, తూ॥గో॥జిల్లా*

***(10వ పేజీ తరువాయి)*** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్వదేశీ, విదేశీ దైవసేవకులు డా॥ మోరీ సెరెల్లో, రైన్ హార్డ్ బోంకే, స్టీవ్ హిల్స్, జాయిస్ మేయర్, డా॥ డిజిఎస్ దినకరన్, డెరిక్ ప్రిన్స్, ఫ్రెడ్రిక్ క్రైస్ట్, జాన్ అగస్టీన్...ఇలా ఎందరో ప్రముఖులకు అనువాదికులుగా ప్రపంచ తెలుగు క్రైస్తవులకు విశిష్ట సేవలందించిన రెవ.సువార్తరాజు హైదరాబాద్ రవీంద్ర భారతిలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం నుండి 'విశిష్ట సేవారత్న', విశాఖ స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ నుండి 'విశిష్ట సేవామణి', సోనిక్ విజన్స్ హైదరాబాద్ వారి నుండి 'గ్రాహం స్టెయిన్స్ అవార్డు', 'కాసా మినిస్ట్రీస్' సామర్లకోట వారినుండి 'అనువాద చక్రవర్తి' గా అవార్డులు బిరుదులు పొందారు.

తన 50వ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేయబడిన సభలో రెవ. సువార్తరాజు మాట్లాడుతూ నేనేమైయున్నానో అది ఆయన దయేనని, తన జీవితంలో అనేక ఒడిదుడుకులు, ఇబ్బందులు ఎదుర్కొన్నానని అయితే తన దేవుడు వాటన్నిటినీ రూపుమాపాడన్నారు. కీర్తన 113:8 ప్రకారం తనను పైకి లేవనెత్తారన్నారు. సేవ నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్ళే క్రమంలో తన భార్య షారోన్ సువార్తమ్మ సాటియైన సహకారిగా తన వంతు బాధ్యత వహించిందని, కుటుంబాన్ని, చర్చి కార్యక్రమాలను కూడా ఆమే కొనసాగించేవారని, తన కుటుంబాన్ని బట్టి ప్రభువును స్తుతిస్తున్నానని సువార్తరాజు అన్నారు.

తనను తన కుటుంబాన్ని ప్రేమించి రాష్ట్ర నలు మూలల నుండి కార్యక్రమానికి హాజరైన వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేవుని సేవలో తాను మరింత బలంగా ముందుకు కొనసాగునట్లు తన కోసం ప్రార్థించాలని కోరారు.

కార్యక్రమంలో సామర్లకోట మరియు పిఠాపురం పాస్టర్స్ అసోసియేషన్లు, రెవ. స్టీఫెన్ కింగ్, రెవ. విజయకుమార్, ఎం.డి.వి కుమార్, రెవ. సిహెచ్ సేంసన్, బిషప్ పి.డేవిడ్‌రాజు, బిషప్ ఇశ్రాయేల్, రెవ.ఐ.జీవన్ కుమార్, బ్రదర్ సేంసన్, సిస్టర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## రెవరెండ్ డాక్టర్ ఈలి సువార్త రాజు సేవా ప్రస్థానం

| | |
|---|---|
| పూర్తి పేరు | : ఈలి సువార్త రాజు |
| తండ్రి | : మెషెక్ జాకబ్ |
| తల్లి | : చిరంజీవి |
| తోబుట్టువులు | : అన్న, తమ్ముడు, చెల్లి |
| పుట్టిన తేది | : ఆగష్టు 8, 1960 |
| పుట్టిన ఊరు | : శ్రీకాకుళం |
| భార్య పేరు | : షారోన్ రోజ్ |
| కుమారులు | : జ్యేష్ఠ కుమారుడు BBM,B.D.,అలహాబాద్<br>ద్వితీయ కుమారుడు, B.Sc., (Foundr : Youth with a Mission) |
| కుమార్తె | : B.Sc.,(Nursing) |
| **సేవా ప్రస్థానం** | |
| వేదాంత విద్య | : 1976-81 (హిందూస్థాన్ బైబిల్ ఇనిస్టిట్యూట్, చెన్నై) |
| బైబిల్ స్కూల్ టీచర్ | : 1981-84 (భీమవరం మన్నా బైబిల్ స్కూల్) |
| అనువాద పరిచర్య | : 1981- |
| వివాహం | : 1983 జనవరి 7 |
| సంఘకాపరి | : 1984- (ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి, సామర్లకోట, గత 6 సం॥లుగా ఏవిధమైన జీతం తీసుకోకుండా) |

డా॥ కె.ఎ.పాల్‌కు అనువాదకులుగా :
1991 (మొట్టమొదటి మహాసభ జింఖానా గ్రౌండ్స్, హైదరాబాద్)

డా॥ డిజిఎస్ దినకరన్‌కు అనువాదకులుగా :1993 నుండి

మొట్టమొదటి టి.వి కార్యక్రమం డా॥ దినకరన్‌తో : 1997

మొట్టమొదటి టి.వి కార్యక్రమం డా॥ కెఏ పాల్‌తో: 1998

టి.విలో వర్తమానికునిగా :
గత మూడు సంవత్సరాలుగా 'ఈ సత్య సువార్త' కార్యక్రమం ద్వారా రక్షణ టి.విలో

బ్రాండ్ అంబాసిడర్‌గా :
గత మూడేళ్ళుగా (రక్షణ టి.వి ఛానల్)

అందుకున్న అవార్డులు :
'విశిష్ఠ సేవారత్న', 'విశిష్ఠ సేవామణి', 'అనువాద చక్రవర్తి', 'మదర్ థెరిస్సా-2009'.

సేవాపరంగా దర్శించిన దేశాలు :
1992 (సింగపూర్), 1995 (ఇశ్రాయేల్,దుబాయ్, అబుదాబి), 2005 నుండి మూడు పర్యాయాలు బైబిల్ స్కూల్ గ్రాడ్యుయేషన్ సర్వీస్‌లో స్పీకర్‌గా యునైటెడ్ కింగ్‌డమ్ (యు.కె), మలేషియా

● **మినీ ఇంటర్వ్యూ :**

# 'అనువాద చక్రవర్తి' డా॥ సువార్తరాజుతో కాసేపు

**క్రై.స :** మీరు ఒక ప్రఖ్యాతిగాంచిన అనువాదకులుగా పేరు తెచ్చుకున్నారు కదా. ఇలా కావడానికి ప్రత్యేకంగా ఏవైనా ప్రయత్నాలు చేశారా?

**సువార్తరాజు :** లేదు.. లేదు. నేను వేదాంత విద్యను ఆంగ్లంలోనే చేశాను. అనంతరం ప॥గో॥జిల్లా భీమవరం మన్నా బైబిల్ స్కూల్‌లో బైబిల్ టీచర్‌గా పనిచేస్తున్న సందర్భంలో అప్పుడప్పుడూ మిషనరీలకు తెలుగు అనువాదం చెయ్యవలసి వచ్చేది. అలా 'జీసస్ హీల్స్' అనే ఆస్ట్రేలియా బృందానికి తెలుగు అనువాదం కావలసి వచ్చి నన్ను ఎంచుకున్నారు. అక్కడి నుండి అనేక మంది ప్రముఖ మిషనరీలకు మాత్రమే కాకుండా మన దేశంలోని ప్రముఖ దైవజనులకు అనువాదం చేసే భాగ్యాన్ని దేవుడు నాకిచ్చాడు. ఇది కేవలం దేవుని కృప మాత్రమే తప్ప నా ప్రయత్నం ఎంతమాత్రం లేదు.

**క్రై.స :** మీరు అనువాదకులుగా ఎక్కువ తృప్తి చెందుతారా లేక బోధకునిగానా?

**సువార్తరాజు :** బోధకునిగానే ఎక్కువ సంతృప్తి.

**క్రై.స :** మీరు బోధకునిగా కంటే అనువాదకునిగానే ఎక్కువ గుర్తింపు పొందారు కదా! మీకు ఎందుకు సంతృప్తి లేదు?

**సువార్తరాజు :** అనువాదమనేది వారేం చెబితే అదే చెప్పాలి. నా స్వంత భావాలుగాని, నాకు చెప్పాలనిపించేట్టుగాని చెప్పడానికి వీలుండదు. ఇష్టం ఉన్నా లేకపోయినా వారు ఏ స్థాయిలో వాక్యాన్ని వివరిస్తే నేను ఆ స్థాయికే సరిపెట్టుకొని అనువదించాలి. అలాగని వారు తక్కువ నేను ఎక్కువ అని కాదు గాని, సంతృప్తి విషయానికొస్తే బోధకునిగానే నేను ఎక్కువగా సంతృప్తి చెందుతాను.

**క్రై.స :** ఇన్నేళ్ళ మీ అనువాద పరిచర్యలో మీకు బాధ కలిగించిన విషయమేమైనా ఉందా?

**సువార్తరాజు :** ఉంది. సభల పాంప్లెట్స్, వాల్ పోస్టర్స్, అడ్వర్టైజ్‌మెంట్‌లలో కనీసం అనువాదకునిగా నా పేరును కూడా వేయకపోవడం నాకు చాలా బాధ కలిగిస్తుంది. బోధకునితోబాటు అనువాదకుడు ముఖ్యుడే కదా! మరి ఎందుకీ వ్యత్యాసం. చాలా మంది వాయిద్యాలు వాయించేవాళ్ళ పేర్లు కూడా వేస్తారు కాని అనువాదకుడి పేరు మాత్రం వేయరు. ఇది చాలా బాధాకరం. అలాగే చాలా టి.వి కార్యక్రమాల్లో అనువాదకుణ్ణి కనీసం చూద్దామంటే కనబడనీయరు. కారణమేంటో తెలియదు కాని ఇది బాధాకరం.

**క్రై.స :** చాలా మంది పెద్ద దైవ సేవకులు ఎవరైనా తమను సభలకు ఆహ్వానిస్తే చాలా షరతులు పెడున్నారు. వారికి ఇచ్చే కానుక కూడా ఎంతివ్వాలో ముందే చెబుతున్నారు. ఇక భోజన వసతి విషయంలో కూడా అనేక నిబంధనలు చెబుతున్నారు. మీరు కూడా అలాంటివేమైనా పాటిస్తున్నారా?

**సువార్తరాజు :** లేదు. కాని ఒక్కటి మాత్రం నన్ను చెప్పనివ్వండి. దైవసేవకులమైన మేము ప్రతి నిత్యం ఏదో ఒక ప్రాంతం తిరుగుతూ కంటి నిండా నిద్ర, కడుపు నిండా తిండి చాలా సార్లు కుదరవు. కనుక దైవజనునికి మంచి భోజనం, వసతి, ప్రయాణ సౌకర్యం కల్పిస్తే కొంత కాలంపాటు ఆరోగ్యంగా పనిచేయగల్గుతాడు. అలా చేస్తే పిలుచుకున్నవారికీ ఆశీర్వాదమే. అలాగని ఖరీదైన ఏర్పాట్లు చెయ్యమని నా ఉద్దేశ్యం కాదు. తమకు అందుబాట్లో ఉన్నంతలో శ్రేష్ఠమైన రీతిలో దైవజనునికి చేస్తే తప్పేమీ కాదు. అయితే నా విషయానికొస్తే ఎప్పుడూ ఎవరినీ ఇంత ఇవ్వండి అంత ఇవ్వండి అని నేను కోరలేదు. దేవుడు వారి ప్రేరేపణ కొలదీ ఇచ్చినది వినయపూర్వకంగా పుచ్చుకొని వారి కొరకు ప్రార్థించడం నాకు మొదటి నుండీ అలవాటు.

**క్రై.స :** ప్రస్తుతం మీరు 'రక్షణ' టి.వి ఛానల్ కి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారుకదా. మరి అనేక ప్రాంతాలలో రక్షణ టి.వి. ప్రసారాలు రావడం లేదు. దీనికి మీరు తీసుకుంటున్న చర్యలేమిటి?

**సువార్తరాజు :** సాధ్యమైనంత వరకు నేను వెళ్ళే ప్రతి సభల్లోను దానికి సంబంధించిన సమాచారం తెలియజేస్తున్నాను. అనేక ప్రాంతాల్లో స్థానిక క్రైస్తవ నాయకులను కలిసి వారి ద్వారా అక్కడి కేబుల్ అపరేటర్‌ను కలిసి దానికి సంబంధించిన 'సెట్‌అప్ బాక్స్'లను కూడా అనేక చోట్ల ఉచితంగా అంజేస్తున్నాను. ఇంకా ఈ ఛానల్ రాని ప్రాంతాలవారెవరైనా మమ్మును సంప్రదిస్తే తగు చర్యలు చేపడతాము.

**క్రై.స :** 'క్రైస్తవ సమాజం' పత్రికపై మీ అభిప్రాయం?

**సువార్తరాజు :** ఒక మంచి క్రైస్తవ సమాచార పత్రిక. నేటి తెలుగు క్రైస్తవ ప్రపంచానికి ఇలాంటి పత్రిక చాలా అవసరం. దీనిని బాగా అభివృద్ధి చేశారు. ఇతర దేశాలకు వెళ్ళినప్పుడు అక్కడ తెలుగువారి మధ్య 'క్రైస్తవ సమాజం' పత్రిక చూడడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది.

'జీవజలములు' రేడియో పరిచర్యల తెలుగు క్రైస్తవ వెబ్‌సైట్‌ను దర్శించండి : www.jeevajalamulu.hpage.com



వినుకొండ(గుంటూరు జిల్లా) : నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల, పద్మ భూషణ్ గుర్రం జాషువా 115వ జయంతి ఉత్సవాలు ఆయన జన్మస్థలం గుంటూరు జిల్లా వినుకొండలో జాషువా సాంస్కృతిక సమాఖ్య(జా.సాం.స) ఆధ్వర్యంలో జాషువా కళా ప్రాంగణంలో సెప్టెంబరు 28వ తేదిన ఘనంగా జరిగాయి.

జా.సాం.స అధ్యక్షులు ఎల్.చార్లెస్ అధ్యక్షతన జరిగిన ఈ ఉత్సవాల్లో స్థానిక శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు చేతులమీదుగా, మరెందరో ప్రజా ప్రతినిధులు,జాషువా అభిమానుల సమక్షంలో ఆచార్య డా॥ ఆర్. ప్రేమానంద్ (పాలకొల్లు),డా॥ఎమ్మెస్ ప్రభాకర్(మలకపల్లి)లను ఘనంగా సత్కరించారు. జాషువా సాహిత్యంపై చేసిన అనేక పరిశోధనలకు గాను వీరికి ఈ సత్కారం లభించింది.

## దివాకర్‌కు రోటరీ క్లబ్ ఘన సన్మానం

మండల స్థాయిలో విశేష సేవలందించినందుకు 'టీచర్స్ డే' సందర్భంగా ప॥గో॥ జిల్లా నిడదవోలు రోటరీ క్లబ్‌వారు యంపియుపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు వేపూరి డేన్ దివాకర్‌ను రోటరీ కమ్యూనిటీ హాలులో సెప్టెంబర్ 4వ తేదీ సాయంత్రం ఘనంగా



సన్మానించారు. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి ప్రభుత్వ అవార్డులు కూడా అందుకొని దేవునికి మహిమ తేవాలని ఆశిద్దాం, దివాకర్ కొరకు ప్రార్థనచేద్దాం.



విజయవాడ రైల్వే ఇనిస్టిట్యూట్ హాలులో గతనెల 14వ తేదిన జరిగిన ఒక రోజు హెబ్రోన్ యూత్ రిట్రీట్ ఎఐసిసి జిల్లా అధ్యక్షులు బ్రదర్ యం.డబ్ల్యు జోబ్ అధ్యక్షతన ఎంతో ఆశీర్వాదకరంగా జరిగింది. డా॥ యం.ఇమ్మానుయేలు(ఉయ్యూరు), డా॥ యం.సి. న్యూటన్‌బాబు(నర్సాపురం) యువతీయువకులకు మంచి సందేశాలిచ్చారు. బైబిల్ క్విజ్, పాటల పోటీలు జరిగాయి. గెలుపొందినవారికి మదర్ థెరెసా, విజయ, ప్రగతి, ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సింగ్ కాలేజీల ఛైర్మన్ టి.అర్జునరావు బహుమతులందజేశారు. అలుపెరుగని సేవకుడు డా॥ ఇమ్మానుయేలును అర్జునరావు, జోబ్‌లు ఈ సందర్భంగా శాలువతో సన్మానించారు. జరిగిన పరిచర్య కొరకు ప్రార్థించుదాం.

**అక్టోబర్ 2. మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో తిరుగులేని పాత్ర పోషించిన మన జాతి పిత మహాత్మ గాంధీ జయంతి. క్రీస్తు ప్రభువు బోధలను ఆచరణలో చూపిన అంతరంగిక క్రైస్తవుడు. దేశంలోని ప్రతి పౌరుడు గాంధీ జీ వలే క్రీస్తు బోధలను అనుసరిస్తే ఎంత మేలు. దేవుని వాక్యమైన బైబిల్ గ్రంధాన్ని ఎంతగానో గౌరవించి, పాటించిన గాంధీజీ కలలుగన్న దేశంగా మన దేశం మారాలని ప్రార్థిద్దాం. పాఠకులకు, ప్రకటన కర్తలకు గాంధీ జయంతి సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు. -ఎడిటర్**






























*Publisher & Owner **Vepuri Sam Sudhakar,** Printer Ponnapalli Srinivasa Rao, Printed at Creative Services, D. No. 1-1-55/3, Upstairs, Opp SBI, Narsapur-534 275, W. G. Dt., A. P. Published at 11-6-26/1, Gandhi Nagar-2, Narsapur-534 275, W. G. Dt., A. P., Editor **Vepuri Sam Sudhakar (Cell : 9963069484)***



# కీ॥శే॥ యం.జె.సామ్యేల్ ఆశయాల సాధనకై తనయుడు జాన్సన్ కృషి



## గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు
## ఉచిత వైద్య సేవలందుకుంటున్న చెరుకువాడ గ్రామం
## విదేశీ నిధులతో నిమిత్తం లేకుండా నిరాటంకంగా సహాయ కార్యక్రమాలు



మినరల్ వాటర్ ప్రారంభిస్తున్న శ్రీమతి జోషి శామ్యూల్

నగర జీవనానికి, ఆధునికతకు అలవాటుపడి తమ సౌఖ్యాలకే ప్రాధాన్యతనిస్తూ కన్న తల్లిదండ్రులను, పుట్టిన గడ్డను మరచిపోయే స్వార్థపరులు ఎక్కువైపోయిన నేటి దినాల్లో ఎంత ఎత్తుకు ఎదిగినా తన తండ్రి ఆశయాలను, తన తండ్రి ఊరిని మరచిపోలేదు కీ॥శే॥ యం.జె శామ్యూల్ తనయుడు జాన్సన్ మేడిది.

తండ్రికి తన గ్రామమంటే ఉన్న మక్కువను, ప్రేమను అర్థం చేసుకున్న జాన్సన్ తండ్రి ఆశయాల మేరకు తన తండ్రి సొంత గ్రామమైన పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ ప్రజలకు అనేక రీతులుగా సహాయమందిస్తున్నారు. చర్చ్ ఆఫ్ క్రైస్ట ద్వారా వచ్చే విదేశీ నిధులున్నా లేకున్నా సుమారు 200 మంది పేద వృద్ధులకు, విధవరాండ్రకు సహాయమందిస్తున్నారు. చార్లిన్ బ్రౌనింగ్ హెల్త్ సెంటర్‌ను ఏర్పరచి వారానికి మూడు రోజులు ఒక వైద్యుని పంపించి గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు, ఉచితంగా మందలు అందివ్వడమే కాకుండా ప్రతి రోజు ఒక నర్సు గ్రామంలో అందుబాట్లో ఉండేలా ఏర్పాటు చేసారు. నేత్ర వైద్య శిబిరాలేర్పరచి వృద్ధులకు పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నారు.

గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకొని వారికి స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన మంచి నీటిని ఉచితంగా అందించేందుకు 'మార్క్ మినరల్ వాటర్ ప్లాంట్'ను ఈ ఏడాది స్థాపించి ఆగష్టు 11వ తేదిన వారి తల్లిగారైన శ్రీమతి జోషి శామ్యూల్ చేతులమీదుగా ప్రార్థనాపూర్వకంగా గ్రామానికి అంకితమిచ్చారు.

ఇవే కాకుండా యువతీయువకులు తమ విజ్ఞానాన్ని, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెపొందిచుకునే విధంగా గ్రామాల్లో బుక్ రీడింగ్ రూమ్‌లను ఏర్పరచి యువతకు మంచి అవకాశాన్ని కలుగజేశారు. అంతమాత్రమే కాకుండా యువతులకు కుట్టు ట్రైనింగ్ ఇప్పించి జీవనోపాదికి కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేసి అనేక మందికి జీవన భృతిని కల్పించారు. పేద వికలాంగులకు ఎంతో ఖరీదైన వీల్ చైర్స్ అందజేసి వారి దైనందిన జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొనే ధైర్యాన్ని నింపుతున్నారు.

సువార్తికులకు పేద సేవకులకు ఉచితంగా సైకిళ్ళు అందజేసి సేవకు ఎంతో ప్రోత్సాహాన్నిస్తున్నారు. ఇవే కాకుండా ఆలయ నిర్మాణాలు, ఆర్థిక సహాయం ఎందరికో అందించి వెన్ను తట్టి బలపరుసున్నారు బ్రదర్ మేడిది జాన్సన్.

ఒక ప్రక్క తండ్రి స్థాపించిన విద్యా సంస్థల నిర్వహణలో, మరోప్రక్క దైవసేవలో, ఇంకో ప్రక్క సాంఘిక సేవలో తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతూ తండ్రి శామ్యూల్ ఆశయాల సాధనకు విశేష కృషి చేస్తూ అనేకుల మన్ననలందుకుంటున్నారు. కీ॥శే॥ యం.జె.శామ్యూల్ లాంటి, బ్రదర్ మేడిది జాన్సన్ లాంటి వ్యక్తులు గ్రామానికి ఒక్కరుంటే జవహర్‌లాల్ నెహ్రూ కలలుగన్న భారత దేశం ఏనాడో ఏర్పడి ఉండేది.

చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ద్వారా న్విహించబడుతున్న పలు సేవా కార్యక్రమాలన్నీ జయకరంగా ముందుకు సాగునట్లును, జాన్సన్ తల్లిగారు శ్రీమతి జోషి శామ్యూల్ ఆరోగ్యం కొరకు, శ్రీమతి ఎస్తేర్ జాన్సన్ మరియు బిడ్డల కొరకు ప్రార్థిద్దాం.



మొదటి మినరల్ వాటర్ బాటిల్‌ను గ్రామస్తునికి అందిస్తున్న శ్రీమతి జోషి శామ్యూల్



చర్చ్ ఆఫ్ క్రైస్ట్ నుండి సహాయం పొందుతున్న విధవరాండ్రు, వృద్ధులు



సహాయంతోబాటు వస్త్రాలు అందజేస్తున్న జోషి శామ్యూల్



సహాయంతోబాటు వస్త్రాలు అందజేస్తున్న జోషి శామ్యూల్



వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో గ్రామస్తుల నుద్దేశించి మాట్లాడుతున్న జోషి శామ్యూల్ వేదికపై శ్రీమతి ఎస్తేర్ జాన్సన్, గ్రామ పెద్దలు



మార్క్ మినరల్ వాటర్ ప్లాంట్ శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీమతి జోషి శామ్యూల్, శ్రీమతి ఎస్తేర్ జాన్సన్




పేదలకు నిరంతరం వైద్య సేవలందించేది ఈ హెల్త్ సెంరు నుండే



బ్రౌనింగ్ హెల్త్ సెంటర్‌లో ఉచితంగా పరీక్షలు



బ్రౌనింగ్ హెల్త్ సెంటర్‌లో ఉచితంగా పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



సంస్థ సహాయంతో కంటి ఆపరేషన్లు చేయించుకున్న పేద వృద్ధులు



పేద వృద్ధులకు కంటి ఆపరేషన్లు చేయించిన అనంతరం వారితో మాట్లాడుతున్న జాన్సన్ మేడిది




చర్చ్ ఆఫ్ క్రైస్ట్ నుండి కీ॥శే॥ శామ్యూల్ జ్ఞాపకార్థం సేవకులకు ఉచితంగా సైకిళ్ళు



సేవకులకు ఉచిత సైకిళ్ళు పంపిణీ చేస్తున్న జాన్సన్ మేడిది



కీ॥శే॥ శామ్యూల్ జ్ఞాపకార్థం వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ



గ్రామ యువతకు విజ్ఞానాన్ని, దైవ జ్ఞానాన్ని అందించే బుక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు



యువతుల జీవనోపాదికి కుట్టు మిషన్లు అందిస్తున్న జోషి శామ్యూల్, ఎస్తేర్ జాన్సన్